# విద్యార్థి వెలుగు

Volume II-Issue IX

September 2019

# Vision and Owning the Ministry



# దర్శనం మరియు పరిచర్యను సొంతం చేసుకోవడం




– సంపాదకీయం

**"నేను యేసు యొక్క ముద్రలు నా శరీరమందు ధరించియున్నాను"** –పౌలు (క్రీ.శ. 48)

క్రీ.శ. 57వ సంవత్సరం వేసవి కాల సమయంలో కొరింథు పట్టణము నందలి యేసు క్రీస్తును విశ్వసించిన ప్రజలకు లేఖ వ్రాస్తూ క్రీస్తు పరిచారకుడుగా తాను పొందిన శ్రమలను జ్ఞాపకం చేస్తాడు. క్రీ.శ. 48లో గలతీ పట్టణము నందలి యేసు క్రీస్తును అంగీకరించిన వారికి తాను పొందిన శ్రమలను యేసు యొక్క ముద్రలుగా వివరిస్తాడు.

వాగ్దానాన్ని నమ్మి, ఆ వాగ్దాన నెరవేర్పుకు వంద సంవత్సరాల వయస్సు వరకు సుష్కించిన శరీరంతో ఎదురు చూచి పొందిన కుమారుని వాగ్దానం చేసినవాడే తిరిగి ఇమ్మంటే... ఒకవైపు వాగ్దానం యిచ్చినవాడు మరోవైపు వాగ్దానాన్ని విశ్వసించి పొందిన కుమారుడు... చివరకు విశ్వాసమే గెలిచింది. ఆ విశ్వాసముద్ర అబ్రహాము జీవితంపై ఎంతో ప్రభావం చూపింది....!

కళ్ళు తెరిచినా కనబడనంత చీకటి. చీకటిలో పెనుగులాట.... తెల్లవారేంత వరకు ఒంటరిగా పోరాడుతూనే ఉన్నాడు. తొడ ఎముక స్థానం తప్పింది. పోరాటం మాత్రం ఆగలేదు. పెనూయేలు అనుభవంలో పేరు మారిపోయింది. దేవునితో పోరాడి పొందిన ఆశీర్వాదం తన శరీరంలో మాయని ముద్రను వేసింది.

ఓ వ్యక్తి పిస్గా కొండను సమీపిస్తున్నాడు... పండ్రెండు పదుల వయసులో నెబో పర్వతాన్ని అధిరోహిస్తున్నాడు... శిఖరానికి చేరుకున్నాడు.... ఓ స్వరం వినపడుతుంది. నేను ప్రమాణం చేసిన దేశం... ఇదే... చూడు.... నువ్వు వెళ్ళడానికి వీలులేదు. నలభై సంవత్సరాల ఎడారి అనుభవం, మరో నలభై సంవత్సరాల అరణ్య ప్రయాణం, రాజుగా ఉండవలసిన వ్యక్తి దేవుని మాట చొప్పున అజ్ఞాత సమాధిలో పాతి పెట్టబడ్డాడు. సాత్వికుని జీవితంలోని దేవుని ప్రజల నిర్గమంలో ఈ ముద్ర ఎంత కఠినమైనది !

పోల్చుకోవడానికి వీలు లేని స్వరూపం... కురుపులతో ఖాళీలేని శరీరం... బూడిదలో కూర్చుని చిల్ల పెంకుకు పనిపెట్టిన ఆకారం. జీవితాన్ని పంచుకున్న వ్యక్తి యథార్థతను విడిచి, దేవుని దూషించి చావును ఆహ్వానించమంటే, గాయపరచి గాయము కట్టే దేవుని వీడని ఊజు దేశస్తుడు పొందిన ముద్రలు అతని యథార్థతకు నిలువెత్తు సాక్ష్యాలు.

బురద గోతిలో కూరుకుపోయినా, మనుషులు కోపంతో అన్యాయంగా కొట్టినా, చెరసాలలో వేసినా, సహోదరులు, స్నేహితులు వెంబడించి గేలిచేసినా, పడిపోతే చూడాలని కనిపెట్టేవారున్నా, దయగా మాట్లాడి ద్రోహం చేసినా, ఈ కఠినమైన ముద్రలన్నీ దేవుడిచ్చిన పనికి సోపానాలుగా మార్చుకుని జనములకు ప్రవక్తగా విలపించాడు.... యిర్మీయా.

బెదిరించినా, కొట్టినా, సంకెళ్ళు వేసినా, బలాత్కరించినా, ఖడ్గముతో చంపినా మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి అనే ఆజ్ఞను, యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై ఉందురనే వాగ్దానమును వారి జీవితాలలో నెరవేర్చుకొనుటకు ఆ ముద్రలను శిష్యులు సంతోషంగా స్వీకరించారు. యేసు నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని ఎంచబడినందున సంతోషించారు.

విద్యార్థి పరిచర్య దర్శనాన్ని పొందిన ప్రొ. ఇనాక్, దాన్ని సొంతం చేసుకున్న చాందపిళ్ళ, పొన్నురాజ్, జయపాల్, సత్మూర్తి, వర్గీస్, అభిషేకరావు, దేవపాల్, అగస్టీన్, దీనబంధు, సిస్టర్ షెర్లీ, ప్రేమక్క, డా. సరళా ఎలీషా ఇంకా... ఇంకా.... ఎంతో మంది ఎన్నో కోల్పోయారు. మరెన్నో నష్టంగా ఎంచుకుని వాటిని విద్యార్థి రక్షణలో క్రీస్తు ముద్రలుగా ధరించారు.

ఇది మన సమయం... వాక్యం ద్వారా కళాశాల విద్యార్థికి సేవ చేయడంలో... లాభాన్ని నష్టంగా ఎంచుకోవడానికి, సౌకర్యాన్ని శ్రమగా మార్చుకోవడానికి, ఖాళీ చేసుకోవడానికి, కరిగిపోవడానికి, ఆపేక్ష కంటే ఉపేక్షకు స్థానమివ్వడానికి, అధిపతిగా కాక దాసునిగా ఉండడానికి, హెచ్చింపుకాక తగ్గించుకోవడానికి, శక్తునిగా కాక రిక్తునిగా ఉండడానికి ఇష్టపడి యేసు ముద్రలు ధరించుకున్న సేవానాయకుల కోసం విద్యార్థి లోకం వేచి చూస్తుంది. దేవుడిచ్చిన దర్శనాన్ని సొంతం చేసుకొని యుఇయస్ఐ ఆవిర్భావ దినోత్సవ శుభవేళలో పునరంకితమౌదాము. ఇది దేవునికిష్టం... ఆయన చిత్తం.

– యం. విజయ ప్రసాద్

**September 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS
Publication Trust

# contents

1. పరిచర్యను సొంతం చేసుకోవడం 4
2. Reflection of 'owning' in the lives of Students and Graduates 10
3. Motivation for Missions 6
4. ప్రకాశించిన నా దర్శనం 21
5. జీవితగాథ–రెవ. పి.టి. చాందపిళ్ళ 22
6. Believers Bible Study 24
7. దర్శనం 26

**EDITORIAL BOARD**
Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr.Nani Babu, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

**October:Mind Matters**
**November: Spiritual Warfare**
**December: Incarnation**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com






## సెప్టెంబరు 18

యుఇయస్ఐ

# ఆవిర్భావ దినోత్సవము

'వేయబడినది తప్ప,
మరియొక పునాది
ఎవడును వేయనేరడు,
ఆ పునాది యేసు క్రీస్తే'

**1 కొరింథీ 3:11**

–ఎడిటోరియల్ బోర్డ్,
యుఇయస్ఐ టియస్.




# పరిచర్యను సొంతం చేసుకోవడం

సభ్యులు పరిచర్యను సొంతం చేసుకొని అందులో మమేకం కావాలి. సంస్థాగత యాజమాన్యం మరియు దానికి అంకితం కావడం కాలక్రమేణా కోల్పోయే ధోరణికి అవకాశం ఎంతైనా ఉంది. పరిచర్య గూర్చిన సంబంధిత సూత్రాల గురించి సభ్యులకు అవగాహన ఇవ్వాలి.

యజమాని అంటే సొంతదారుడు. అతను ఎవరికీ జవాబుదారీగా ఉండడు. అయినప్పటికీ, "పరిచర్యను సొంతం చేసుకోనుట" గురించి మాట్లాడేటప్పుడు ఒక నిర్దిష్టమైన పరిచర్య విషయంలో యజమానులు యజమానులుగా కాక గృహనిర్వాహకులుగా తమను తాము సిద్ధపరచుకోవాలి. ఈ చర్చలో మన హృదయాన్ని యుఇయస్ఐ పరిచర్య వైపు ప్రేరేపిస్తాం. ఈ ప్రేరణ యేసుక్రీస్తు యొక్క పని యు.ఇ.యస్.ఐ. ద్వారా లేదా మరే ఇతర సంస్థ ద్వారా అయినా జీవితకాలం పాల్గొనేటట్లు చేస్తుంది.

**గృహ నిర్వాహకత్వం మరియు పరిచర్యను సొంతం చేసుకొనుట**

పరిచర్యను సొంతం చేసుకోవడం అంటే, ఆ పరిచర్యలో మంచి గృహ నిర్వాహకులుగా ఉండడం. మన ఆలోచనా విధానాన్ని, మన సంబంధాలను, మన ఆధ్యాత్మిక వృద్ధిని, మన శరీరాలను, మన సమయాన్ని, మన ఆస్తులను నిర్వహించాలని దేవుడు ఆశిస్తాడు. గృహనిర్వాహకత్వములోని అన్ని విషయాలు ఈ మూడు శీర్షికలలో ఏదో ఒకదానిలో ఇమిడి ఉంటాయి. 1) మన సమయం (జీవితం), 2) మన నైపుణ్యాలు (సామర్థ్యాలు మరియు వరాలు), 3. ధనం (డబ్బు మరియు భౌతిక ఆస్తులు). ఇవన్నీ మనకు దేవుడిచ్చనవి, మరియు మనం వాటిని కలిగి ఉన్నాము వాటన్నిటికి మన దేవుడు యజమాని. మనము వాటిని సంపాదిస్తాము, కాని దేవుడు సంపాదించడానికి, అనుభవించడానికి వీలు కల్పిస్తాడు. మనం వాటిని అభివృద్ధి పరచవచ్చు, వాడవచ్చు మరియు వాటిని వృధా కూడా చేయవచ్చు. అవన్నీ విలువైన బహుమతులు. దేవుడు వాటిలో దేనినైనా మన నుండి ఎప్పుడైనా ఉపసంహరించుకోగలడు. యుఇయస్ఐ స్టాఫ్ సహెూ. టి.యన్. స్టెర్రట్ కెనాడాలోని తమ ఆస్తిని విక్రయించి, యు.ఇ.యస్.ఐ.కి ఇచ్చే ఉద్ధేశంతో హైఫీల్డును కొనుగోలు చేసాడు. ఇది పరిచర్యను సొంతం చేసుకోవడాన్ని ప్రతిబింబించే చర్య. ఈ దేశంలో చాలా మంది గ్రాడ్యుయేట్లు ఇలాంటి సాక్ష్యాలను కలిగి ఉన్నారు.

**దేవుని యొక్క ప్రత్యేకమైన పిలుపు విషయమై ఆధారం**

మనమందరం వెళ్లి శిష్యులను చేయమని దేవుని నుండి "సాధారణ పిలుపు" ఉంది. (మత్తయి 28:20). ఈ సాధారణ పిలుపు కొద్దిమంది విశ్వాసులకు మాత్రమే కాదు, కానీ ఆయనను నమ్మిన వారికందరికీ సంబంధించిన ఆజ్ఞ. అదే సమయంలో గృహనిర్వాహకత్వము యొక్క పిలుపు విషయములో పరిమితులు ఉన్నందున

గృహనిర్వాహకత్వము నిర్వర్తించుటకు ఒక ప్రత్యేక పరిచర్య చేయు విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలి. నేను దీనిని 'ప్రత్యేకమైన పిలుపు" అని పిలుస్తాను. ఇక్కడ మనం సామర్థ్యాలు, ప్రతిభ మరియు ఆర్థిక వనరులను పెట్టుబడిగా పెట్టవచ్చు. అన్యజనులకు అపొస్తలుడిగా ఉండడం పౌలు యొక్క ప్రత్యేకమైన పిలుపు (రోమా 11:13) 1970వ సంవత్సరం, నేను రక్షింపబడిన సమయంలో నా పరిచర్య విద్యార్థుల మధ్య అని నేను గ్రహించాను. తరువాత నేను నా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం వెళ్ళినప్పుడు, నేను మరింత స్పష్టంగా కనుగొన్నాను. అది యుఇయస్ఐ ద్వారా విద్యార్థి పరిచర్య అని. నేను దీనిని ప్రత్యేకమైన పిలుపుగా భావించాను. మరియు నేను 1975లో హైఫీల్డు లోని అధ్యయన కేంద్రంలో ఉన్నప్పుడు ఇది ధృవీకరించబడింది. దేవుడు నన్ను యుఇయస్ఐ నుండి తీసివేసి, మరెక్కడైనా నాటవచ్చు. కానీ అప్పటి వరకు యుఇయస్ఐ పరిచర్య నా నిర్ధిష్టమైన పిలుపు అని నాకు స్పష్టమైనది. ఆయన నన్ను నాటిన చోట నేను ఆయన కోసం ఫలించాలి. విద్యార్థి పరిచర్య అనునది దేవుని నుండి వచ్చిన పిలుపా ? ఏ సందేహం లేకుండా ఇది మీకు స్పష్టమైనదా ? ఈ విషయంలో మనకు స్పష్టత ఉంటే ఖచ్చితంగా పరిచర్యను సొంతం చేసుకుంటాము.

**మన పితురులు చూపిన వారసత్వాన్ని మనం సొంతం చేసుకోవాలి**

మనం సొంతం చేసుకుని దానిని మన తరువాత తరానికి అందజేసే వారసత్వం ఉందని దేవుని స్తుతించాలి. విశ్వాస సహిత జీవితం, సేవకత్వము, మౌనధ్యాన సమయం, వ్యక్తిగత ప్రార్థన, సిద్ధాతం మరియు జీవితంలో దేవుని వాక్యాన్ని కేంద్రంగా కలిగి ఉండడం, తెరువబడిన గృహము, వ్యక్తిగత ప్రేమ, వ్యక్తిగత సువార్త, సామూహిక నాయకత్వము, విద్యార్థి చొరవ మొదలైనవి మన మౌళిక విలువలు.

**మనము ఏ విధంగా సొంతం చేసుకోవాలి ? (పరిచర్యను సొంతం చేసుకున్నామని స్పష్టం చేసే సంకేతాలు)**

✦ యుఇయున్ఐ వారమనే భావనను మనం అనుభవిస్తున్నాము. అది లేకుంటే మనం అనాథలుగా మిగిలిపోతాము. సహవాసంలోని సహ విశ్వాసులతో మనము ఆనందిస్తాము. మనం ఎప్పుడు కలిసినా ప్రేమ యొక్క వెచ్చదనాన్ని అనుభవిస్తాము.

✦ స్థానిక లేదా ప్రాంత కార్యక్రమాలకు క్రమంగా హాజరవుతాము.

✦ కార్యక్రమాల కోసం ప్రతిసారి మమ్మల్ని ఆహ్వానిస్తారని మనము ఆశించము. మరోవైపు ఇతరులను కూడా ప్రోత్సహించడానికి మనము చొరవ తీసుకుంటాము మరియు వారిని సహవాసానికి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తాము.

✦ మనం యుఇయస్ఐ కోసం క్రమం తప్పకుండా ప్రార్థిస్తాము మరియు యుఇయస్ఐ ప్రార్థనాలేఖలు/పత్రికలు, యుఇయస్ఐ ఇన్‌టచ్, క్యాంపస్ లింక్, విద్యార్థి జ్వాల, విద్యార్థి వెలుగు మొదలగు వానిని ప్రార్థనా సమయాలలో ఉపయోగిస్తాము.

✦ సహవాసంలో సంతోషించే వారితో సంతోషించి, దు:ఖిస్తున్న వారితో వారి దు:ఖంలో పాలొందుతాము. సంతోషించే వారిని చూచి మనము అసూయపడము. దు:ఖపడుతున్న వారికి దూరం కాము. మన సహోదరుల కష్ట పరిస్థితులలో సంతోషించము.

✦ పరిచర్యలో ఏదైనా తప్పు జరిగినప్పుడు ఆ వైఫల్యం యొక్క సామూహిక బాధ్యత మనకు ఉంటుంది. ప్రార్థనలో మోకాళ్ళను వంచుతాము. మనము సరైన వేదికలోనే మన సమస్యల గురించి మాట్లాడుతాము మరియు ఏదైనా సమస్యను పరిష్కరించడానికి నిజమైన సహాయాన్ని అందిస్తాము.

✦ సహవాసంలో బాధ్యతలను తీసుకోవలసిన అవసరం ఏర్పడినప్పుడు మనము సేవా నాయకుని హృదయంతో సంతోషంగా అంగీకరిస్తాము. మనము దానిని సమస్యగా భావించము.

✦ మన యు.ఇ.యస్.ఐ. యొక్క ఆర్థిక అవసరాలను పూర్తిగా తీర్చడానికి ప్రార్థిస్తాము, ప్రయత్నిస్తాము.

✦ మన సామర్థ్యానికి అనుగుణంగా ఉద్యమానికి సహాయం చేయడానికి మనము మన సమయాన్ని ఉపయోగిస్తాము.

✦ మనము యు.ఇ.యస్.ఐ. ఉద్యమానికి అవసరమైన విధంగా మన నైపుణ్యాలు, సామర్థ్యాలు మరియు తలాంతులు, వరాలను అభివృద్ధి చేసుకుని వాటిని సహవాసం ఆత్మీయంగా బలపడడానికి, సరిచేయబడడానికి ఉపయోగిస్తాము.

✦ యు.ఇ.యస్.ఐ. మరియు స్థానిక సంఘాల మధ్య వారధిగా పనిచేయడానికి ప్రయత్నిస్తాము. మనము మరింత అవగాహన మరియు పరిచర్య కోసం వివిధ క్రైస్తవ సంస్థలతో మంచి సంబంధాన్ని పెంచుకుంటాము. మనము వివిధ స్థానిక సంఘాలతో లేదా సంస్థలలో మన స్థానాన్ని ఈ దిశగా ఉపయోగిస్తాము.

✦ మనము మన గృహాలను అవసరమైన విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వర్కర్స్ మరియు వివిధ కార్యక్రమాల కోసం తెరచి ఉంచుతాము. మన గృహాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి నిర్విరామంగా ప్రయాణించే స్టాఫ్ వర్కర్స్‌కు విశ్రాంతినిచ్చే వయాసిసులు.

✦ మనము ఇతర విద్యార్థులకు మరియు గ్రాడ్యుయేట్లకు, యుఇయస్ఐని పరిచయం చేస్తాము. నగరానికి కొత్తగా వచ్చిన వారికి సహవాసహస్తాన్ని అందిస్తాము. వాక్యానుసారమైన సంఘాన్ని, నివసించడానికి గృహాన్ని పిల్లలకు మంచి పాఠశాలను కనుగొనడానికి మనము సహాయం చేస్తాము. అవసరమైనప్పుడు ఉద్యోగం లేదా జీవిత భాగస్వామిని కనుక్కోవడంలో కూడా మనము సహాయం చేస్తాము.

✦ మనము అవసరంలో ఉన్నవారికి పుస్తకం, సి.డి. లేదా ఏదైనా ఇతర పఠన, బోధనా సామాగ్రిని తిరిగి తీసుకొనే విధంగా ఇస్తాము.

✦ మనము లౌకిక, ఆధ్యాత్మిక సలహాదారులు, శిక్షకులుగా అందుబాటులో ఉంటాము.

✦ మనము మన ఇయు విద్యార్థులతో లేఖలు, ఫోన్‌కాల్స్, మెయిల్స్ లేదా చాటింగ్ ద్వారా వారు మన స్థలాన్ని విడిచిపెట్టిన తర్వాత కూడా వారికి సన్నిహితంగా ఉంటాము.

✦ మనము కొన్ని కార్యక్రమాల సమయంలోనే కాకుండా వసతి గృహాలలోని విద్యార్థులను, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వర్కర్లను వారి గృహాలలో కలసికొనుటకు ప్రణాళిక సిద్ధపరచుకుంటాము.

**పరిచర్యను సొంతం చేసుకోలేదని తెలిపే సూచనలు**

✦ ఎవరైనా పిలచినప్పుడు లేదా నాయకత్వంలో వున్నప్పుడు మాత్రమే పాల్గొని మిగిలిన సమయాలలో కేవలం ప్రేక్షక పాత్ర వహించడం.

✦ విమర్శకులుగా ఉండుట, యు.ఇ.యస్.ఐ. పేరు ప్రతిష్టలను నీరుగార్చే ప్రయత్నాలు చేయుట. 'మీ ఇయు వాళ్ళు' అని సంబోధించుట, సహవాసం నుండి దూరమగుటకు ప్రయత్నం చేయుట.

✦ విషయాలు అనుకూలంగా లేదా సౌకర్యవంతంగా ఉన్నప్పుడు, ప్రతి విషయం సవ్యంగా జరిగినప్పుడు మాత్రమే పాల్గొనుట.

✦ ప్రతి చిన్న విషయానికి ప్రతిస్పందించే సున్నితమైన డార్లింగ్‌లా ప్రవర్తించుట.

✦ కొత్త ప్రదేశానికి వెళ్ళినప్పుడు గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వర్కర్లు, విద్యార్థుల మొబైల్ నెంబర్లు తీసుకోవడానికి ప్రయత్నించక పోవడం.

✦ ఇయు, ఇజిఎఫ్ వ్యక్తులను గుర్తించి వారిని ఆయా ప్రదేశాలలో విద్యార్థి పరిచర్యకు పరిచయం చేయడానికి ఆసక్తి చూపకపోవడం.

✦ ప్రతి విషయంలో స్వంతమార్గం కలిగి ఉండాలనుకోవడం మరియు ఇతరుల అభిప్రాయాలను పరిగణకు తీసుకొనకపోవడం.

✦ యు.ఇ.యస్.ఐ.కి సామూహిక నాయకత్వం ఉందనే విషయం మరిచిపోవడం.

✦ కలతచెంది ఏకీభవించని ఇతరులతో స్పర్థలను తెచ్చుకోవడం. సహవాసాన్ని విభజించి అహాన్ని నెరవేర్చుకోవడం.

✦ భాష లేదా కొన్నిసార్లు కులప్రాతిపదికన పక్షపాతంతో వ్యవహరించుట.

✦ నాయకత్వ పదవికి అంటి పెట్టుకొని రాబోయే తరానికి నాయకత్వాన్ని అందించడానికి సిద్ధంగా లేకపోవడం.

✦ వేదికను ఆక్రమించుకోవాలనుకోవడం, వేదికను ఇతరులతో పంచుకోవాలనే ఆలోచన లేకపోవడం.

✦ డబ్బు, సమయం మరియు శ్రమ ఆధారంగా ఖర్చును లెకించడం, మరియు అది కష్టపెట్టినప్పుడు పరిచర్య నుండి ఉపసంహరించుకోవడం, ప్రక్కకు వెళ్ళిపోవడం.

✦ సాధ్యమైన ప్రతిచోట ఉండడానికి ప్రయత్నించడం, అనేక సంస్థల కార్యకలాపాలలో పాల్గొనాలని కుతూహల పడడం.

✦ ఎవరికీ జవాబుదారిగా ఉండకపోవడం, స్వంతత్రంగా పాల్గొనాలని కోరుకోవడం. పరస్పరం ఆధారపడకూడదనే భావన కలిగి ఉండడం (యూదా 21-25).

✦ క్షమించకపోవడం, ఏ సయోధ్యకు వెళ్ళకపోవడం, ఈ ప్రక్రియలో సహవాసం నుండి నిష్క్రమించడం లేదా ఇతరులను నిష్క్రమించేటట్లు ప్రోత్సహించడం.

**"నేను నాటితిని, అపొల్లో నీళ్ళు పోసెను, వృద్ధి కలుగజేసిన వాడు దేవుడే! కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలో నైనను, నీళ్ళు పోయు వానిలోనైనను ఏమియులేదు. నాటువాడును, నీళ్ళు పోయువాడును ఒక్కటే ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును"** 1 కొరింథీ 3:6-8

**- సహో. యం.యస్. రవికుమార్, నెల్లూరు**

(అనువాదం : ఇవాంజెలిజం అండ్ టెస్టిమొనీ డిపార్ట్‌మెంట్ వారి సౌజన్యంతో...)




Once a gentleman visited a temple under construction where he saw a sculptor making an idol. Suddenly he noticed a similar idol lying nearby. Surprised, he asked the sculptor, "Do you need two statues of the same idol?" "No," said the sculptor without looking up, "We need only one, but the first one got damaged at the last stage." The gentleman examined the idol and found no apparent damage. "Where is the damage?" he asked. "There is a scratch on the nose of the idol." said the sculptor, still busy with his work. "Where are you going to install the idol?" The sculptor replied that it would be installed on a pillar twenty feet high. "If the idol is going to be erected at such a height who is going to notice know that there is a scratch on the nose?" the gentleman asked. The sculptor stopped his work, looked up at the gentleman, smiled and said, "I know it and God knows it."

The desire to be excellent comes only when we "own" something, and this "ownership" comes exclusively of the fact whether someone appreciates it or not. Excellence is a drive from inside, not outside. Excel at any task given to you – not necessarily for someone else to notice but for your own satisfaction.

When a sculptor involved in making IDOLS is so diligent to excel, how much more we, who are in (REAL) God's business, should be!!!

Owner is someone who owns something. When we talk about "Owning the ministry and student initiation", we mean "developing a heart for a particular ministry as stewards". A yearning heart alone will motivate and keep us involved in Jesus mission.

Dr. Abdul Kalam, the president of India said, "The future of the nation is shaped by the young people of 19 years age." College students will shape the future of the nation. The famous saying says "Today's Students are tomorrow's leaders and that is very much true and the history of student's ministry proves that.

UESI is a student movement, in which students are at the very core. Since UESI is committed to evangelizing, discipling, and building up of believing student leaders, its strength and uniqueness lies in encouraging students to be responsible for their activities and be at the helm of affairs.

Our Vision: "**Transformed students impacting the campuses and the Nation as Disciples of the Lord Jesus Christ.**"

The 'Third' dimension of our UESI's VISION statement is IMPACTING

CAMPUSES AND NATION. The intent of this part of the vision statement is developing student-disciples to "serve as spiritual leaders making local, national and global impact". The tasks that lay before us are:

✓ To develop student-disciples as 'salt' and 'light' in this world.

✓ To challenge -for pursuing spiritual roles.

✓ To motivate -for sacrificial and risk oriented service.

We are called to be SALT and LIGHT in this world (Matt. 5: 13, 14), both of which make a difference wherever they are. SALT – dissolves quickly to give its taste. LIGHT – wherever it shines dispels darkness.

Today students are known as Generation Y, are intelligent, talented, innovative and industrious. They can explore, do their best, in spite of the conditions. The decision and the direction they take at this stage will affect their future of our nation. But the question is, which way they are heading for? If these students are directed in a right way, they will become useful vessels for God.

**Trends among college students:**

Josh McDowell Says "University students are struggling with questions, "Who am I? Where did I come from? Where am I going? He adds, "Their problems are mainly emotional and not intellectual". They are in restless condition. They are craving for something worthwhile to live. When these questions are not answered they turn to different kinds of bad habits and ruin their lives. Some of the influencing forces among students in the campus.

1. Pressure of studies and competition.
2. Peer Pressure, Identity crisis.
3. Influence of Media.
4. Internet pornography, sex and immorality.
5. Drinking and smoking.
6. Materialism.
7. Fashions, parties.
8. Live in relationships.

The list goes on .....

In these circumstances only Christ can meet all the deepest needs of their hearts and transform their lives. This situation is challenging to every believer to act and to act effectively.

We all have a "call" from God to go and make disciples (Matt 28:20). This calling is not an option for few believers, but a command for all His disciples. "It is good for a man to bear the yoke while he is young" Lam 3:27. College students also are included in the Gods great commission. John Stone said "Often one of the most neglected yet strategic fields of Christian witness is students work". In college campuses students are scattered like sheep without a shepherd. God called Abraham to be a blessing to His people, God called Joseph to protect His people, God called Moses and Prophets to deliver His People and in fullness of time God Sent His son Jesus Christ (Gal 4:4-6), He sent His Holy Spirit (John 14:16)., He wants you and me to be a blessing

to this generation. John 17:18.

God has chosen us and entrusted us to be a blessing to this generation. Therefore, keeping in view of the need of reaching students, let's be a blessing to this generation by owning and initiating the UESI Student Ministry.

**How does one own the ministry?**

- Feel the sense of belongingness to the ministry without that which we feel we are orphaned.
- We should love the fellowship and make an effort to meet each other and to be encouraged in the Lord.
- As far as possible we should be regular in attending the programs and meetings. Without expecting anyone's invitation for the programs.
- On the other hand, take initiate in inviting others and bring them to the fellowship.
- Pray regularly for ministry and follow monthly prayer letters / magazines.
- Strive to meet the financial needs.
- Plan and visit students, hostel and campuses.
- When the fellowship requires our help in taking responsibility, we should gladly accept it with a heart of servant leader.
- When something goes wrong, own the collective responsibility of the failure.

**Best Practices for owning the ministry;**

**BBS Growth:**

1. Prepare topic wise Bible studies which will enable them to grow spiritually.
2. Invite good speakers from outside either once in a month or once in two months
3. Proper planning of BBS.
4. Graduate being a coach and encourage senior students to take up BBS.
5. Review Bible studies on regular basis.

**EBS Growth:**

1. Receive Students with a smile.
2. Preparing and keeping the room clean.
3. If possible prepare to serve some snacks and tea.
4. Personal interaction before and after EBS.
5. Encourage Believing students to do Personal evangelism and invite them for EBS.
6. Prepare EBS with current topics, PPTs or Videos relevant to the present days.

**MPC Growth:**

1. Graduates need to take Initiative.
2. In Active student with Active Graduate.
3. Senior Student with two junior students allotted to take care of them till the end of academic year.
4. Regular time of fellowship, prayer and intimation.
5. Monthly once invite them for a Lunch or dinner.

**Believers Retreat:**

1. In the beginning of the academic year try to impart vision, mission and goals.
2. To teach and educate all the AIMS of UESI.
3. Once in a month for strengthening

existing believers.
4. Combined gatherings for Students & Graduates.
5. Better fellowship and intimacy.
6. Need for activity based retreats.

**Senior Advisors Role in EU Ministry:**

1. A couch and a mentor.
2. For Strategic planning and implementation (Goal, Action and Review).
3. Model Life (Servant Leadership).
4. Need based planning, try to reduce crowded programs.
5. Bridge between Students and Graduates.
6. Encourage EUs for all-night prayers and fellowship.
7. SA house should be a Open Home (Bearing and Caring).

**Senior Advisor Role in EGF:**

1. Monthly once to present Student Ministry report in EGF.
2. Review on EU Bible studies and MPCs.
3. Invite EGF members to EU Committee meetings.
4. Bridge the gap between EU and EGF.
5. Invite Students and Graduates for prayer.
6. Proper utilization of Graduates.

**Motivating the In-active graduates:**

1. Praying with them.
2. Inviting and encouraging them to participate in EGF.
3. Take them to student's rooms.
4. Giving opportunities according to their talents.
5. Informing them about the need.

**Graduates role in developing Students Ministry:**

1. Coaches.



2. Trainers.
3. Guides.
4. Love God and His mission for reaching students.
5. Pray and be filled with word of God.
6. Mentoring at least one student.
7. Vision and passion for students.

**Conclusion:.**

The EU is a place where students learn to be the disciples of Christ. They learn "Life Skills," skills to study and share God's Word, Friendship, Evangelism, Fellowship, Developing Christian mind and thinking.

They need to develop 'holistically', relate healthily to our world and the issues they face, and learn from the mistakes they commit. Student then becomes imperative to help them be leaders, take decisions and be responsible.

The need of the hour is leadership – leaders who can influence and impact society. Leaders are needed in every walk of life – local, national and global; churches and communities; homes and marketplaces; schools and colleges; businesses and industries; legislature, judiciary and bureaucracy.

*'Although potential leaders are born, effective leaders are made.' – Bennie E. Goodwin, a black American Educationist.*

Prakash Rapaka, Secretary P & E Dept.

From the Secretary's Desk....

# FIRST EXECUTIVE COMMITTEE MEETING OF 2019 – '20

**Acadamic Year (Which was held on 18th August '19)**



## URBAN & INTERNATIONAL CELL:

E.C. has decided to appoint Dr.Dayakar, OU as Secretary for Urban & international students.

## PLANNING OF SECOND TRIENNIAL CONFERENCE:

Dates : 11th - 14th January 2020. Venue : Word and Deed, Hyderabad.

Theme : "Unity, Love and Prayer" ... John 17:20 - 23

**Speakers**:

**Keynote address** : Mr. A S Isaac

**Devotions** : Mr. David Raj Kumar **Exposition :** Mr. Tejdor Tiewsoh

**Plenary - 1**: Leaving a Legacy : Mr. John Victor, Kurnool.

**Plenary - 2:** a. For students –Friendship Evangelism : Mr. Kodandaram

b. For Graduates- Missions in 21st century : Mr. Shibu K Mathew

**Elective Seminars:**

1. Premarital Counselling : Mr & Mrs. Gaddam Sudhir Kumar
2. Open Home : Mr & Mrs. E. J Moses.
3. Reaching Neighbours : Mr. M. Anil Kumar.
4. Student Initiative : Mr. K. Ravi Kumar, Staff
5. Model E.U student and the model world : Mr. John Sukumar
6. Impacting Society : Dr. Ramesh Babu, Kodad.
7. Cults : Mr. Y.V.R. Prasanna
8. Social Evils : Mr. T.B. Franklin
9. Facing Opposition : Mr. Srikanth, Ranga Reddy
10. Overcoming addictions : Mr. Duke Jaya Raj
11. Foundations for Success of marriage : Mr & Mrs. Moshe Babu
12. Social Media : Mr. John Christopher
13. Set apart for His glory : Dr. Santhi Sudhakar & Dr. Dolly Suresh (Combined for Lady Grads and Students)
14. Christian Giving : Mr. Stanley Jones
15. Understanding the importance of Church : Mr. Anand, NTPC

It was decided to encourage EU students to excel in their studies and necessary help may be extended by local graduates in this regard.

It was decided to encourage and win 2% of students by Personal Evangelism and 1% of students from "Friends of other faith" (FOF).

## APPOINTMENTS AND TRANSFERS:

Mr. Lingampalli Sridhar presently working as staff coordinator for Khammam district has been appointed as Staff for Khammam district with effect from 1st September 2019.

Mr. John Bhushanam Graduate of Vidyanagar zone appointed as office staff with effect from 1st September 2019.


Mr. C. Raghupathi appointed as the staff coordinator for Adilabad district with effect from 1st September 2019.

Mr. K. Ravi Kumar, staff of Nizamabad, base is shifted from Kamareddy to Armoor with effect from 1st September 2019 and he will look after the Adilabad District ministry.

Respectfully submitted by

**Mr. A. Justin Anand Raj**, Executive Secretary, UESI-TS

# పుస్తక సమీక్ష




అదొక మారుమూల గ్రామము, అక్కడ ఒక పేద కుటుంబం, దానిలో ఒక కుర్రవాడు. పాఠశాల మరియు కళాశాల విద్య కోసం ప్రక్కనే ఉన్న పట్టణానికి పయనం. అక్కడ జరిగిందో "ఎన్‌కౌంటర్". తుపాకులు, తూటాలతో కాదుగాని కొంతమంది మాటలతో, ముఖ్యంగా ఒక వ్యక్తితో. అక్కడ నుంచి ఒక సరిక్రొత్త మలుపు, చదువు ముగించడం, ప్రభుత్వ ఉద్యోగం రావడం, అదికాదు అని సంపాదన లేని మరొక రంగం ఎంచుకోవడం, తనతో ఎన్‌కౌంటర్ జరిగిన వ్యక్తిని అనేక మందికి పరిచయం చేయడం, ఆవ్యక్తి ఇచ్చిన శక్తితో జిల్లా, ప్రాంతము, రాష్ట్రము, దేశము, అంతర్జాతీయంగా ప్రభావం చూపడం... ఇలా అన్నీ కాలంతో సమానంగా గుర్రాల్లాగా పరుగెత్తాయి. అన్నిటికీ కారణం ఆ ఒక్క ఎన్‌కౌంటర్, ఆ వ్యక్తి... అతనిచ్చిన శక్తి...

ఎవరు, ఏమిటి, ఎలా... ఇలా అనేక ప్రశ్నలకు ఈ పుస్తకము ఒక జవాబు. ఆ కుర్రవాడి జీవితాన్ని మలుపు తిప్పిన వ్యక్తి ఎవరోకాదు. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు, ఆయనిచ్చిన శక్తి మరేంటో కాదు... సువార్త శక్తి. ఒక గ్రామీణ హైందవ విశ్వాసం కలిగిన యువకుణ్ణి దేవుని చేతిలో వాడుకొను పాత్రగా మార్చిన యేసుక్రీస్తు. సువార్తశక్తిని అందుకొని క్రొత్త ప్రపంచానికి క్రొత్త జీవితంకు దిశానిర్దేశం జరిగింది.

సరే కాని ఇంతకీ ఆ కుర్రాడు ఎవరు? అక్కడికే వస్తున్నా... ఏడు పదుల వయస్సుకు దగ్గర పడుతున్నా అలుపెరగని పోరాటధీరుడు మన ప్రియ సహోదరుడు యం. క్రిష్ణయ్య...

ఇయు పరిచర్యలో ఈ పేరు విననివారు లేరు. ఈతముక్కల అనే మారుమూల గ్రామం నుండి ఒంగోలు పట్టణానికి వచ్చి ప్రభువును కలుసుకొని, విద్యను ముగించి స్టాఫ్ వర్కర్‌గా రాయలసీమను రతనాల సీమగా మార్చి, రాష్ట్రానికి నాయకత్వం వహించి, జాతీయస్థాయిలో పరిచర్య విభాగం కార్యదర్శిగా వినూత్న సేవలందించి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో సంఘాలతో కలిసి కాపరులకు, నాయకులకు తర్ఫీదు అందిస్తున్నారు.

సహో. యం.క్రిష్ణయ్య, ఆయన భార్య లోయిస్‌కు ఇద్దరు కుమారులు, వారికి ఐదుగురు సంతానం.

- క్రిష్ణయ్య అన్నకు వ్యక్తిగతంగా సువార్త చెప్పిన జాకబ్ ఎవరు ?
- జోసెఫ్ అభిషేకరావు, సి.యస్. దత్ గారితో ఈయన సాన్నిహిత్యం ఏంటి ?
- ఒంగోలులో ఇయు ఎలా ప్రారంభించబడింది ?
- బిల్లీ గ్రేహమ్, రవి జకర్యాస్‌తో అన్నకు పనేంటి ?
- జాన్‌స్టాట్, J.J. ప్యాకర్ ని ఎలా కలిశారు ?
- ఒక కుగ్రామం నుండి ఇంగ్లాండు దేశమునకు ఎందుకు, ఎలా వెళ్ళగలిగారు ?
- విద్యార్థి పరిచర్య దాని ఫలాలు ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమలో ఎలా ఉన్నాయి ?
- ప్రస్తుతం అన్న అక్క సంఘాల మధ్య ఎలాంటి తర్ఫీదు ఇస్తున్నారు ?

ఇలా అనేక ప్రశ్నలు, కాని ఒకే జవాబు – ఈ పుస్తకం

ఈ పుస్తకం కావలసిన వారు UESI-TS రాష్ట్ర కార్యాలయాన్ని సంప్రదించండి. వెల – 150/–

– **సహో. సందీప్**, స్టాఫ్, రంగారెడ్డి.



# Motivation for Missions

*(God's love for you in Jesus – The Gospel means to us)*

**Yella Swamy Kathy**
Secretary, Missions Dept., UESI-TS

Are we in any way exhausted of engaging in God's missions?

If so, there is much in these verses to reignite our passion.

We participate in missions because we fear the Lord (2 Cor. 5:11). Fear is used here in the sense of reverence. Because Paul has a deep reverence for God and longing to see God's name honoured, he engages wholeheartedly in Gospel mission. A similar passion for God's name will lead us to do likewise. Further, there is the glory of the Gospel itself. Try to appreciate the breath-taking scope and power of the reconciliation, of which verses 2 Cor. 5:18 - 21 speak.

The Gospel means to us:

1. He reconciled us for HIMSELF.
2. Not counting our sins against the God.
3. His commitment was reconciled with God the Father and made us ambassadors for Christ.
4. Christ is appealing to the Father to make us righteous and
5. Finally made us co-workers with Him and for HIM

What a wonderful Gospel is this! Isn't? What is more, God uses us to share it. We are ambassadors, Christ representatives that's the reason why we are called as Christians! We might have thought of another way of getting the Gospel out but, amazingly, God uses you and me. What a privilege!

We also pointed to a further motive for missions: Christ's love compels us (2 Cor. 5:14). When I was in UESI National Missions Conference in 2000, I was present at a question and answer session with a missionary who had spent many years in cross cultural missions. At one point he turned the table on us and asked us a question: What motivates you for missions? We came back with several answers and responses. To our surprise he said we were missions something and directed us to 2 Corinthians 5:14. We were told that if we did not love others with the love which Christ puts in our hearts we would find it hard to sustain a life of faithful missionary service. There are many motives for missions and we need them all, but we should never forget the words of Paul: CHRIST'S LOVE COMPELS US.

We can also see this with the reference to Ezekiel in 3:17-19, where God told, "Son of man, I have made you a watchman over the house of Israel; when you hear a word from My mouth; give them a warning from Me. If I say to the wicked person: you will surely die, but you do not warn him – you don't speak out to warn him about his wicked ways to save his life – that wicked person will die for his iniquity. Yet I will hold you responsible for his blood. But if you warn a wicked person and if he does not turn from his wickedness or his wicked way, he will die for his iniquity, but you have saved your life."

Paul was living each day in the fear of the Lord. He met Jesus on the road to Damascus and he knew the awesomeness of being in the presence of the living God.

It would help us well to recapture a sense of the amazement, the awe, the wonder and reverential fear of God's presence.

Paul says in 1 Thes. 2:4 we have been entrusted with the Gospel. And to whom has He entrusted it? Is it only the evangelists? Is it only the preachers? Is it only the missionaries or only those who've been to seminary? Are those the only people to whom He has entrusted the message? Or has He entrusted it to each of us? Not at all.

God is calling each one of us to seek the lost ones around us, you need to tell them where they are heading for either to an eternal life or eternal Hell. He is challenging us to wake up and do what Jesus created us to do; to become the evangelist He created us to be. Being an evangelist means do His will and reflect Him through your life, not only with deed but with deeds. Let Him re-ignite the passion in your soul. Let Him make His word like a fire within your bones. The best way to show our love and reverence for the Lord is by allowing Him to work in us and through us to accomplish His task which He has entrusted to us.



# ప్రకాశించిన నా దర్శనం

– సహోదరి శ్యామలా కృపారావు, ఎ.జి. జోన్.

కాలేజ్ అవర్స్ అయిపోగానే బ్యాగు తగిలించుకొని బయటకుకొచ్చా, అలా కొద్ది దూరం నడిచానో లేదో దూరం నుండి ఎ.ఆర్. రహమాన్ కంపోజ్ చేసి పాడిన వందే.... మాతరం... అనే పాట వినిపిస్తుంది. నా అడుగులు ఆగిపోయాయి. కారణం ఏదైనా "దేశభక్తి" పాట విన్న నాలోని దేశభక్తి తన్నుకొని బయటకొస్తుంది. హృదయం ఉద్వేగంతో ఊగిపోతుంది. ఇండిపెండెంట్స్‌డే కొరకు కొంతమంది స్టూడెంట్స్ డ్యాన్స్ ప్రాక్టీసు చేస్తున్నారు కదా! అని అర్థమయ్యింది. పాటను ఆస్వాదిస్తూ చిన్నగా అడుగులేస్తున్నా చిన్నతనములో స్కూల్లో పాడిన దేశభక్తి గేయాలు, వాటి కొరకు చేసిన ప్రోగ్రామ్స్ గుర్తుకొచ్చాయి. ప్రతిరోజు పలికే ప్రతిజ్ఞ 'భారతదేశం నా మాతృభూమి' గుర్తొచ్చింది. నా దేశం ఎంతో సుందరమైనది. సహజవనరులతో, పచ్చని పంటలతో అలరారే అందమైన దేశం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, వీరులు, రాజులు, కవులకు పుట్టినిల్లు ఈ దేశం. యేసు శిష్యుడైన తోమా అడుగు పెట్టిన పునీత దేశం నాది. "స్వాతంత్ర్యం నా జన్మ హక్కని" చాటి చెప్పినదే నా దేశం. ఇది నాదేశం.... నేను ఈ దేశ వీరున్ని.... ప్రపంచ పటంలో 'ఇండియా' తన చేతులు చాచి పిలుస్తున్న యేసులా కన్పిస్తుంది నాకు.

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్
దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూని యేదైనా, వొక మేలు
కూర్చి జనులకు చూపవోయి

అని కవి గురజాడ రాసిన గేయం గుర్తుకొచ్చి వళ్ళు గగుర్పాటుకు లోనైంది. నేనైతే ఇయు పుణ్యమా అని యేసును స్వంత రక్షకునిగా అంగీకరించాను. మిగతా నాలాంటి విద్యార్థుల సంగతేంటి ?

"మార్పు చెందిన విద్యార్థులు ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులుగా కళాశాల ప్రాంగణాలను, దేశాన్ని ప్రభావితం చేయడం" ఈ దర్శనాన్ని ఎలా సొంతం చేసుకోగలను, అని ఒక్క క్షణం నిరాశ ఏర్పడింది.

సువార్త చెప్పడం తప్ప మిగిలిన అన్ని దేవునికిష్టమైన పనులే చేస్తాను. సువార్త చెప్పకపోవడానికి చాలానే కారణాలున్నాయి మరి. సువార్త నిజంగా ఎలా చెప్పాలో తెలియకపోవడం, మరొకటి అనాసక్తి. నాకంటే బాగా పరిచర్య చేసే వాళ్ళు చాలా మందే ఉన్నారనే భావం, భయం... ఎదుటి వారు అడిగిన ప్రశ్నలకు సరైన జవాబు చెప్పలేని తనం, క్లాస్ మేట్స్, రూమ్‌మేట్స్ వారికి వారుగా దేవుని ప్రస్తావన తెచ్చినా యేసుని పరిచయం చేయలేని చేతగాని తనం. అసౌకర్యంగా, ఇబ్బందిగా.... తప్పు చేస్తున్నాను అన్న బాధతో గడిపిన పరిస్థితులెన్నో... దేవుని వాక్యాన్ని సరైన రీతిలో ధ్యానించకపోవడం కూడా మరొక కారణం.

మనసంతా చేదుగా అనిపిస్తూ వుంది. దేవుడు నన్ను పిలిచాడు నిర్ణయించుకున్నాడు.. ఏర్పరుచుకున్నాడు. ఈ కాలేజ్‌లో తనకు సాక్షిగా ఉండటానికి.... కానీ నేను చేస్తున్నదేమిటి ? రూంకొచ్చి బ్యాగును కాట్ పైకి విసిరేసి ఫ్రెషప్ అయి వచ్చాను. చాలా బాధగా ఉంది నాకు. ఈ బాధ ఎన్నో రోజులుగా గూడుకట్టుకుని ఉంది. దేవుడు చాలా విధాలుగా హెచ్చరించాడు. కానీ ఎలా వెళ్ళాలో... ఎటు వెళ్ళాలో... ఏమి చెప్పాలో తెలీదు. ఈ విషయం నేను దేవున్ని అడగలేదనుకుంటా చాలా విచారంగా ముఖం టవల్‌తో తుడుచుకుంటున్నాను. తలుపు కొట్టిన శబ్దంతో ఈ రోజు బైబిల్ స్టడీ కోసం అన్ననే వచ్చి ఉంటాడు అనుకున్నా. వెళ్ళి సంతోషంగా తలుపు తీశా. చిరునవ్వుతో స్టాఫ్ సతీష్ అన్న. బావున్నావా తమ్ముడూ! అంటూ భుజం చుట్టూ చేయి వేశాడు. ఉండబట్టలేక ఏడ్చేశాను. విషయం నెమ్మదిగా అడిగి తెలుసుకున్నాడు అన్న. నీకిలాంటి బాధ కల్గడం.... నువ్విలా ఫీలవ్వడం... నీలో ఉన్న పరిశుద్ధాత్మ దేవుని పనే... ఆయన్ని అడిగితే అన్నీ నీకు ఉపదేశిస్తాడు... ఆయన మంచి బోధకుడు సుమా అన్నాడు.

తోటి విద్యార్థుల పట్ల నిజమైన సానుభూతి సువార్తకు ఆజ్యం పోస్తుంది. సువార్తకు శ్రోతను సంపాదించి పెడుతుంది. ఈ సానుభూతి అవసరములో ఉన్న వారిని పట్టించుకుంటుంది. సానుభూతి లేకుండా తోటి విద్యార్థులను సంపాదించుకోలేము. వారి భావోద్వేగ,

మానసిక, సాంఘిక, ఆధ్యాత్మిక అవసరాలు, సమస్యల పట్ల ఇ.యు. విద్యార్థి సున్నితత్వాన్ని, సానుభూతిని కనపర్చాలి. ఒంటరితనం, అసంతృప్తి, అభద్రతా భావం, భవిత గురించిన అయోమయం, బ్రతుకు పట్ల అవగాహన లోపం, దాని పరమార్థం తెలియని అమాయకత్వం, అల్లరి, చిల్లరగా ఉండటమే ఆనందం అనే భ్రమ... స్టయిల్‌గా... మోడ్రన్‌గా ఉంటేనే గుర్తింపు అనే అపనమ్మకమూ ఇవి నేటితరం సమస్యలు. సుఖం కోసం, క్షణికావేశాలకు లోబడటం... అదో అందమైన అనుభవమే గాని వారికి పొరబాటు, తప్పు కాదు. సరదా జీవనం కొరకు హింసా ప్రవృత్తి... ప్రేమించిన వ్యక్తి కాందటే నిర్దాక్షణ్యంగా నరికేసే కాఠిన్యం... ఆశించిన ర్యాంకుల రాలేదని ఆత్మహత్యలు... చిన్న ఓటమిని కూడా అంగీకరించలేని బేలతనం ఇలా పరస్పర విరుద్ధ ధోరణుల మధ్య భిన్నమైన పోకడలతో కొట్టుమిట్టాడే నేటి యువతరానికి క్రీస్తును మించిన రక్షకుడు ఎక్కడున్నాడు ? లేడని వారికి తెలిసేలా చెప్పేదెవరు ? నువ్వు... నేను కాదా ?

మన జీవితాలు సువార్తకు ప్రతిరూపాలు కాకుండా, తోటి వారితో వారి అవసరాల్లో తాదాత్మ్యం చెందకుండా మనం క్రీస్తు కోసం విద్యార్థి లోకాన్ని సంపాదించడం కల్ల అన్నాడు నా భుజాన్ని తట్టుతూ...

పరిశుద్ధాత్మ దేవుడే అన్న ద్వారా నాకు బోధించాడనిపించింది. థ్యాంక్స్ అన్నా! అన్నాను... అన్న రెండు చేతులు గట్టిగా పట్టుకుని... నా కళ్ళెదుట దేవుని మార్గం కనిపించింది. నాకు మరింత ప్రకాశవంతంగా కనిపించింది నేను సొంతం చేసుకోవడానికి.




# ఎ.జి. జోన్ - దృష్టి కేంద్రీకరిద్దాం

## పచ్చని పంటకై ప్రార్థిద్దాం, పనిచేద్దాం...

– సహో. జి. సందీప్, స్టాఫ్, రంగారెడ్డి.

ఆచార్య జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విద్యాలయము, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణా రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్శిటీ, పి.వి. నరసింహారావు తెలంగాణా వెటర్నరీ యూనివర్సిటీ, హోమ్ సైన్స్ కళాశాల మొదలగు పేరెన్నికగన్న విద్యాసంస్థలు ఎ.జి. జోన్‌లో ఉన్నాయి. అంతేకాక యం.బి.ఎ. కళాశాలలు – 2, డిగ్రీ కళాశాలలు – 2, జూనియర్ కళాశాలలు – 4, ఒక ఇంజనీరింగ్ కళాశాల ఉన్నాయి. ఈ కళాశాలలలో దాదాపు 3500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

యుఇయస్ఐ–టి.యస్ ఫోకస్ ఏరియాస్‌లో ఎజి జోన్ ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ జోన్‌లో 1985లో పయనీరింగ్ వర్క్ జరిగింది. విద్యార్థుల మధ్య పరిచర్య ప్రారంభించబడింది. 'జంటనగరాలు ఐ.సి.ఇ.యు' బాధ్యత తీసుకొని కొంత పని జరిగించారు. 1988లో లకిడీకాపుల్ నందలి హోటల్ ద్వారకాలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రాం ద్వారా అగ్రికల్చరల్ యూనివర్సిటీ నందు 1985లో ప్రారంభించబడిన పరిచర్య ప్రోత్సాహించబడి బలపడింది. ఈ పొలములో సహో. ఎడ్వర్డ్ విలియమ్స్, సహో. జి. సుధీర్ కుమార్, సహో కాల్విన్ వంటి స్టాఫ్ వర్కర్లు, సహో. జాన్ పాల్, సహో. దేవసుందర్, సహో. కె. సామ్యూల్, సహో. యం. సుధాకర్ వంటి గ్రాడ్యుయేట్లు పనిచేశారు.

ప్రస్తుతం ముగ్గురు విశ్వాస విద్యార్థులు, 25 మంది విశ్వాస విద్యార్థినులు, 7 గ్రాడ్యుయేట్ కుటుంబాలు, 1 సింగిల్ గ్రాడ్యుయేట్ ఈ జోన్ నందు విద్యార్థి పరిచర్యకు ముఖ్య వనరులుగా ఉన్నారు. విద్యార్థినుల మధ్య పరిచర్య విషయములో కొంత మంది సీనియర్ విద్యార్థినులు ఇన్‌చార్జ్ పర్సన్స్‌గా ఉంటూ పరిచర్యను పర్యవేక్షిస్తున్నారు.


**ప్రార్థనాంశములు :**

- విద్యార్థుల మధ్య (బాలురు) పరిచర్య ప్రోత్సహించబడి బలపడునట్లు
- యూనివర్సిటీ క్యాంపస్‌లో నాలుగు కళాశాలలో బైబిల్ స్టడీస్ ప్రారంభించి, కొనసాగించునట్లు
- ఇయు నేపథ్యం కలిగిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరములో చేరునట్లు
- సహో. జి. రాజేష్‌బాబు, యన్‌పిఎ. సంపూర్ణఆరోగ్యం కొరకు
- సహో రాయ్, సహోదరి ఆషాలకు దేవుడిచ్చిన పాపను బట్టి స్తుతిస్తూ పాప యొక్క సంపూర్ణమైన ఆరోగ్యం, ఎదుగుదల కోసం ప్రార్థించండి.
- ఇ.జి.ఎఫ్ బైబిల్ స్టడీ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు
- సహో. సత్యనారాయణ రాజు, సహో. కళాధర్ హైదరాబాద్‌కు బదిలీ అగునట్లు
- సహోదరి శారదా కిషోర్ సుఖప్రసవం కొరకు
- విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు ప్రభువుతో కలిసి పనిచేయునట్లు

"మేము దేవుని జత పనివారమైయున్నాము" 1 కొరింథీ 3:9

– సహో. సి. చిన్న నాగరాజు, స్టాఫ్ కోఆర్డినేటర్, రంగారెడ్డి.




**Book Title** : డా॥ టి. యన్. స్టైరెట్ (జీవిత చరిత్ర)

Author : డా॥ అర్జునన్

No. of Pages : 134 Pages

Publishers : UESI Publication Trust, UESI - AP

కొంతమంది దీపాలుగా వెలిగితే, మరికొంతమంది ఉ ప్పువలె ఎవరి గుర్తింపుకు నోచుకోలేదు. కానీ గొప్ప ప్రభావాన్ని చూపారు. దేవుడు యూనియన్ ఆఫ్ ఇవాంజిలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా చరిత్రలో ఆయన మహిమ కొరకు నార్టన్ మరియూ ఎలోయిస్ స్టైరెట్ దంపతులను ఉపయోగించుకున్నాడు. వీరు మొదటి శతాబ్దపు అకుల మరియు ప్రిస్కిల్లాల వంటి వారు.

"భారతీయ విద్యార్థులను క్రీస్తు కొరకు మలచిన శిల్పి డా॥ టి.యన్. స్టైరెట్ జీవిత చరిత్ర" చదివి నేను ఎంతగానో ప్రోత్సహించబడ్డాను. ఈ పుస్తకములో 21 అధ్యాయాలు ఉన్నవి. ప్రతి అధ్యాయము ప్రత్యేకమే. దేవుడు ఈ పుస్తకము ద్వారా నాతో మాట్లాడాడు, వాటిని తెలియజేయాలని నా ఆకాంక్ష.

భారతీయ క్రైస్తవులకు మూడు బహుమానాలను ఇచ్చారు.

1. దేవునికి తమను తాము సమర్పించుకొని తమకు ప్రాముఖ్యమైనవి అన్నీ దేవునికి ఇచ్చారు.
2. బైబిల్‌ను ఏ విధముగా అర్థము చేసుకోవాలి అను పుస్తకమును రచించారు.
3. వారి ఆస్తియైన హైఫీల్డును ఇష్టపూర్వకముగా యుఇయస్ఐ పరిచర్యకు బహుకరించారు.

"ఆయన అమెరికా ఫుట్‌బాల్ కోచ్‌గా అవ్వాలని ఆశపడ్డారు, కానీ ఇండియాలోని యౌవనస్తులు శ్రద్ధగా వాక్యాన్ని ధ్యానించే శిక్షణ ఇచ్చే కోచ్‌గా దేవుడు ఆయనను నిర్ణయించాడు"

ఆయన ఏ బాధ్యత తీసుకున్నా చిన్న చిన్న విషయాలను చక్కగా నిర్వహించేవాడు. ఆయన భార్యయైన ఎలోయిస్ గురించి కొన్ని విషయాలలో ప్రోత్సహించబడ్డాను, ఆమె యవ్వన కార్యకర్తగా జీతం లేకుండానే ఉద్యోగములో చేరినది. ఆమె హృదయం ప్రేషితసేవ చేయాలనే తపనతో మండిపోయేది.

ఒకే విధమైన దర్శనము కలిగి కలిసి పనిచేశారు.

ప్రొ. ఇనాక్, జాన్ మూడి, హెచ్.ఎస్. పొన్నురాజ్‌లు డా. స్టైరెట్ గారి నిరాడంబర అంకితభావం కల్గిన జీవితమును బట్టి సవాలు చేయబడ్డారు. తన విద్యార్థులు విషయాలను ఖచ్చితంగా చెప్పాలని డా. స్టైరెట్ గారు కోరుకొనేవారు.

"ఎఫెస్సీ 4:15 ప్రేమ కలిగి, సత్యము చెప్పుచు క్రీస్తు వలె ఉండుటకు మనము అన్ని విషయములలో ఎదుగుదుము" అనే వాక్యము అయన జీవితానికి చుక్కానిగా ఉన్నది.

హైఫీల్డులో మమ్మీ డాడి.... నార్టన్ మరియూ ఎలోయిస్‌లు చూపిన తల్లిదండ్రుల ప్రేమను బట్టి విద్యార్థులు వారిని మమ్మి డాడి అని పిలిచేవారు.

చాలా మంది విద్యార్థులు హైఫీల్డులో దేవుని నమ్ముకొని వారి జీవితాలను ప్రభువుకు సమర్పించుకొన్నారు. వారిలో జోసఫ్ అభిషేకరావు ఒకరు.

హైఫీల్డు అభ్యసించే ఒక స్థలము
హైఫీల్డు స్వస్థపరిచే ఒక స్థలము
హైఫీల్డు సమర్పించుకొనే ఒక స్థలము
హైఫీల్డు సమాధానమిచ్చే ఒక స్థలము

దీని గురించి చదువుతున్నప్పుడు ఎప్పుడెప్పుడు హైఫీల్డుకు వెళదామా అని అనిపిస్తుంది నాకు.

అందరి ముందు తప్పును ఒప్పుకోవడమనేది ఆయన యొక్క వినయము. 'ఇప్పుడే చేయుము' అనేది నార్టన్ గారి నియమము. 'మాటల కంటే జీవితం పెద్దగా మాట్లాడుతుంది' అని చెప్పేవారు నార్టన్ స్టైరెట్ గారు.

"దేవుని పని దేవుని మార్గంలో జరగాలి. దేవుని పని మనుష్యరీతిగా జరిగిస్తే అది సాతాను పని అవుతుంది" అని హెచ్చరించేవారు.

స్టైరెట్ దంపతులు హోదా కన్నా వ్యక్తులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. నార్టన్ గారి అభిప్రాయములో మంచి మానవ సంబంధాలు కల్గియుండటమే ఆత్మీయ పరిపక్వతకు గుర్తు.

ఎలోయిస్ స్టైరెట్ విద్యార్థులను ఎప్పుడూ ఈ విధంగా హెచ్చరించేవారు. "వస్తువులను ప్రేమించి మనుష్యులను ఎప్పుడూ ఉపయోగించుకోవద్దు. మనుష్యులను ప్రేమించి వస్తువులను ఉపయోగించుకోండి."

"ప్రభువు పనిలో తాను ఒక గొలుసులోని కొక్కెము వంటి దానిని అని చెప్పుము."

నా గతాన్ని చూచినప్పుడు అపజయాలు, నష్టాలే కనిపిస్తాయి. నేను ఊహించిన భవిష్యత్ ఆశాజనకంగా లేదు. కానీ ప్రభువు అన్నాడు, "కుమారుడా భయపడకుము నా సిలువ రక్త మూలముగా అత్యున్నతమైనది ఇంకా రావలసి ఉన్నది."

నార్టన్ స్టైరెట్ జీవిత చరిత్ర చదివి నేనెంతగానో దీవింపబడ్డాను, ప్రోత్సహించబడ్డాను. అలాగే యవ్వన సేవకునిగా ఉన్న నన్ను ఈ పుస్తకం ఎంతగానో ఆకట్టుకున్నది. నన్ను నేను దేవునికి సమర్పించుకోవాడానికి, ఈ పుస్తకం ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. యుఇయస్ఐలో వున్నటువంటి ప్రతి స్టూడెంట్ మరియు ప్రతి గ్రాడ్యుయేట్ ఈ పుస్తకమును తప్పక చదవాలని సిఫారసు చేయుచున్నాను.




# ప్రార్థనాంశాలు

# సెప్టెంబర్ 2019

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో-ఆర్డినేటర్ - Bro. Venu

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: ఖమ్మం - సహో. దయాకర్

వరంగల్ - సహో. యం. అనీల్

స్టాఫ్: సహో. రాజేష్ దాసరి

స్టాఫ్ కో-ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్

గ్రాడ్యుయేట్ హెల్పర్:సహో. కె. కిరణ్ కుమార్,

**వరంగల్ :**

ఫలభరితంగా జరిగిన ఇనాగరల్ ప్రోగ్రాం మరియు గాస్పల్ ఈవెనింగ్, బ్రదర్ వేణు, సిస్టర్ ప్రశాంతిలకు దేవుడు అనుగ్రహించిన బాబు కొరకు, సిస్టర్ టెహరకు విజయవంతంగా జరిగిన సర్జరీకై స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్ ఫాలో అప్స్ కొరకు, 13 నుండి 15 వరకు జరగనున్న ఇవాంజెలిస్టిక్ కాంప్స్ కొరకు, స్టూడెంట్స్ ఇనీషియేటివ్ కొరకు, ఇబియస్ మరియు బిబియస్‌లు అర్థవంతంగా జరుగునట్లు, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు స్టడీస్ బ్యాలెన్స్ చేసుకొనుటకు, సిస్టర్ టెహర, సిస్టర్ తేజ డేవిడ్, సిస్టర్ రజని, సిస్టర్ ప్రశాంతిల ఆరోగ్యం కొరకు, మాస్టర్ అలెన్ శామ్యూల్ ఎడమ కన్ను సమస్య నుండి కోలుకొనునట్లు, అన్ని గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**రాంపూర్ :**

గడచిన విద్యా సంవత్సరంలో బ్రదర్ సంపత్ డిటి క్యాంప్ మరియు ఎల్.టి. క్యాంప్ అటెండ్ అయినందులకై, బ్రదర్ అరుణ్ బయో డీ గ్రేడబుల్ బాగ్స్ తయారీ సంస్థను నెలకొల్పినందుకు స్తుతించండి.

వీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల లో ఇబియస్ ప్రారంభించునట్లు, సంపత్ డిప్లొమా ఫైనల్ ఇయర్ స్టడీస్ మరియు ఫ్యూచర్ కొరకు, వీఎంఆర్ కళాశాల విద్యార్థులకై ఇ-క్యాంప్ నిమిత్తం ప్రార్థించండి.

**నర్సంపేట :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్ బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్ కు అటెండ్ అయిన విద్యార్థులు ఇవాంజిలిస్టిక్ క్యాంప్ అటెండ్ అగునట్లు, బాలాజీ, జయముఖి హాస్టల్స్‌లో కాంటాక్ట్ కొరకు, బ్రదర్ సునీల్ సింగిల్ గ్రాడ్యుయేట్ వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**తొర్రూర్ :**

గడచిన విద్యాసంవత్సరంలో సిస్టర్ ఉపేంద్ర పరిచర్యలో చురుకుగా పాల్గొనుటను బట్టి స్తుతించండి.

సిస్టర్ ఉపేంద్ర వివాహం కొరకు, సమత మరియు సాయిరాం డిగ్రీ కళాశాలల్లో కాంటాక్ట్ కొరకు, సమత కాలేజీలో ఇంటర్ చదువుచున్న విద్యార్థి విష్ణు యొక్క సహోదరి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**స్టేషన్ ఘనపూర్ :**

సెయింట్ థామస్ స్కూల్ లో లభించిన బాయ్స్ మరియు గర్ల్స్ బైబిల్ స్టడీ కొరకు వెన్యు, లోకల్ పాస్టర్ సపోర్ట్ బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్, ఇబియస్ ప్లాన్ చేయునట్లు, పరిచర్య ఎఫెక్టివ్‌గా జరుగుటకై కనీసం ఒక గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ అయినా ఇక్కడకు వచ్చునట్లు ప్రార్థించండి.

**మహబూబాబాద్ :**

గడచిన విద్యాసంవత్సరంలో పరిచర్య అంతటిలో దేవుని కాపుదల మరియు నడిపింపు, బయ్యారం మరియు మహబూబాబాద్‌లలో జరిగిన ప్రేయర్ వాక్స్, బయ్యారం లో ఇబియస్, బిబియస్ స్టార్ట్ చేయునట్లు దేవుడు ద్వారాలు తెరచుట బట్టి స్తుతించండి.

స్థానిక విద్యార్థుల కొరకు, ఎస్సీ,ఎస్టీ,బిసి హాస్టల్స్ లో విద్యార్థుల కాంటాక్ట్స్ కొరకు, ఈ నెలలో జరుగనున్న గాస్పల్ ఈవెనింగ్స్ నిమిత్తం ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ : – సహో. నెహెమ్యా

**బాన్స్‌వాడ :**

పాత విద్యార్థులు సహవాసం లో చేరడం బట్టి స్తుతించండి.

5 గురు నూతన గ్రాడ్యుయేట్లను ట్రైన్ చేయునట్లు, డిగ్రీ మరియు బిఎడ్ స్టూడెంట్స్‌ను రీచ్ అగుటకు, గర్ల్స్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**కాటారం :**

ఇజియఫ్‌లో అందరి ఆరోగ్యాన్ని బట్టి, గర్ల్స్ మరియు బాయ్స్ గాస్పల్ ప్రోగ్రామ్స్ జరిగినందుకు, ఈ విద్యాసంవత్సరంలో వార్షిక ప్రణాళిక, నూతన కమిటీ బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక లోని ప్రోగ్రామ్స్ అన్ని సక్రమంగా జరుగులాగున, నూతన కమిటీ అర్థవంతంగా పని చేయులాగున, సిస్టర్ ఇందు, సిస్టర్ యశోదల మంచి ఆరోగ్యం కొరకు, గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువు, ఆరోగ్యం, దేవునిలో ఎదుగుదల, నూతన కాంటాక్ట్స్ కొరకు, అర్థవంతమైన పరిచర్య, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, బైబిల్ స్టడీస్ సక్రమంగా జరుగునట్లు, సెప్టెంబర్‌లో ఇవాంజెలిస్టిక్ క్యాంప్, ప్రతీ నెల జరిగే కంబైండ్ గాదరింగ్, ఫాస్టింగ్ ప్రేయర్ గూర్చి ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**నిజామాబాద్ జోన్ 1:**

నిర్వహించిన గాస్పల్ ఈవెనింగ్ మరియు ఫ్రెండ్ షిప్ డే లకు బాయ్స్ (24), గర్ల్స్ (15) మంది అటెండ్ అయినందులకు, జరిగిన పర్సనల్ ఇవాంజలిజం వర్క్ షాప్, జరిగిన మ్యూజికల్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవెనింగ్ కు అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్ కొరకు, రెగ్యులర్ ఇబియస్, బిబియస్ మరియు ఎమ్.పిసిలు క్రమంగా జరుగునట్లు, ఇ– క్యాంప్ కొరకు, స్టూడెంట్స్ తమ కాలేజీలలో టెస్టిమోని కలిగి ఉండునట్లు ప్రార్థించండి.

**తెలంగాణ యూనివర్సిటీ :**

2019–2020 వార్షిక ప్రణాళిక కొరకు, ఇంటిగ్రేటెడ్ స్టూడెంట్స్‌ని రీచ్ అగునట్లు, బైబిల్ స్టడీస్ రీస్టార్ట్ అగుటకు, ప్రతి దినం జరిగే ప్రేయర్ సెల్ అర్థవంతంగా క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ దర్శనం కలిగి పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు ప్రార్థించండి.

**బోధన్ :**

బాయ్స్ ఇబిస్ స్టార్ట్ అగుటను బట్టి స్తుతించండి.

ఇ–కాంప్ కు 20 మంది విద్యార్థులను పంపుటకు, గ్రాడ్యుయేట్లు చురుకుగా పనిచేయునట్లు, అర్కేయ ఇంజనీరింగ్ కాలేజీలో నూతన కాంటాక్ట్స్ కొరకు, బిసి ఇంటిగ్రేటెడ్ కాలేజీని రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**జెఎన్‌టియు, మంథని :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్‌లో 8 మంది విద్యార్థులు (5 గర్ల్స్ & 3 బాయ్స్) రెస్పాండ్ అగుటను బట్టి, ఏలియా (డిప్లొమా స్టూడెంట్) బట్టి స్తుతించండి.

పర్సనల్ ఇవాంజెలిజం వర్క్ షాప్, ఇ–కాంప్, ఫాలో అప్ కొరకు, రెస్పాండ్ అయిన విద్యార్థులు మినిస్ట్రీకి అటాచ్ అగునట్లు, నూతన విద్యార్థుల కొరకు, స్టూడెంట్స్ మినిస్ట్రీ మరియు స్టడీస్‌ని బాలెన్స్ చేయగలుగునట్లు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రీయేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్. నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

**సైదాబాద్ జోన్ :**

నూతన ఇయు, ఇజియఫ్ కమీటీలు, జరిగిన ఇనాగరల్ ప్రోగ్రాం, స్టూడెంట్స్‌కి వచ్చిన మంచి ఫలితాలు, బ్రదర్ చిట్టిబాబు హౌస్ కనస్ట్రక్షన్ పూర్తి అగుటను బట్టి,

బ్రదర్ జ్ఞానరాజు ఆరోగ్యం రికవరీ అయినందుకు, సిస్టర్ కాథరీన్ సియంటిసి అటెండ్ అగుటను బట్టి స్తుతించండి.

ఫ్రెండ్ షిప్ డే గాస్పల్ మీట్స్, ఎంవిఎస్ ఆర్, టికేలర్, బాలాపూర్, మీర్పేట్‌లలో, నూతన కమిటీలు నమ్మకంగా పనిచేయునట్లు, బ్రదర్ జ్ఞాన రాజు ఆరోగ్యం పూర్తిగా కోలుకొనునట్లు, స్టూడెంట్స్ అందరు స్టడీస్ మినిస్ట్రీ బాలెన్స్ చేయగలుగునట్లు, బ్రదర్ అనిల్ హౌస్ కనస్ట్రక్షన్ కొరకు ప్రార్థించండి.

**కూకట్ పల్లి జోన్ :**

ఎల్‌టి క్యాంప్ కండక్ట్ చేయడంలో దేవుడు సహాయము చేసినందులకు, 10 మంది స్టూడెంట్స్ (9 గర్ల్స్ & 1 బాయ్) అటెండ్ అగుటకు, నూతన ఇయు ఇజియఫ్ కమిటీల కొరకు, జె.ఎన్.టి.యులో బైబిల్ స్టడీస్ కండక్ట్ చేయుటకు అఫీషియల్ గా పర్మిషన్ లభించినందులకు, గాస్పల్ ఈవెనింగ్ జిడిసి మరియు జెఎన్‌టియు హాస్టల్స్‌లో జరుగుటను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్ల ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం, నూతన కాలేజీలను రీచ్ అవ్వాలనే గోల్స్‌ను ఈ సంవత్సరం మీట్ అగునట్లు, జెఎన్‌టియు గర్ల్స్ యుజి మరియు పిజి హాస్టల్స్ లో బైబిల్ స్టడీస్ రీస్టార్ట్ అగునట్లు, బిబియస్ మరియు ఏమ్‌పిసిలు క్రమంగా జరుగునట్లు, అనారోగ్యంతో ఉన్న బ్రదర్ వెంకటేష్ నిమిత్తం ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

ఇయు, ఇజియఫ్ నూతన కమిటీల కొరకు, జరిగిన ఇనాగరల్ మరియు పర్సనల్ ఇవాంజిలిజం ప్రోగ్రాం బట్టి, సిస్టర్ అరుణ భారతి TEQUIP ప్రోగ్రాంకు సెలెక్ట్ అగుటను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్ కుటుంబాలు మరియు సింగిల్ గ్రాడ్యుయేట్లు మినిస్ట్రీ లో చురుకుగా పాల్గొనునట్లు, బ్రదర్ రమేష్ ఆరోగ్యం మరియు బ్రదర్ జాన్ వెస్లీ డెంగ్యు ఫీవర్ నుండికోలుకొనునట్లు, కాంపస్ కు నూతనంగా వచ్చే విద్యార్థులు వారి ఆత్మల రక్షణ కొరకు, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ స్టడీస్, ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్.సి.యు జోన్ :**

జరిగిన సి.యం.ఒ.పి మరియు ఇనాగరల్, మూవీ స్క్రీనింగ్, ఎంఫిల్ మరియు పిహెచ్.డి సీట్స్ పొందిన స్టూడెంట్స్ నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

నూతన కాంటాక్ట్స్ కొరకు, బైబిల్ స్టడీస్ కొరకై ఓపెన్ రూమ్స్, నూతనంగా ఇబిస్ సెల్స్ ప్రారంభించునట్లు, స్టూడెంట్స్ తమ స్టడీస్ మరియు మినిస్ట్రీని బాలెన్స్ చేయునట్లు, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ యొక్క స్పిరిచ్యువల్ గ్రోత్ నిమిత్తం ప్రార్థించండి.

**దిల్‌షుక్ నగర్ :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ప్రేయర్ వాక్స్, రెగ్యులర్ కాంట్రిబ్యుషన్, బ్రదర్ జాకబ్ కుమారుడు శామ్యూల్‌కు విజయవంతంగా జరిగిన కంటి ఆపరేషన్, జరిగిన ఇనాగరల్ ప్రోగ్రాం మరియు ఇవాంజిలిస్టిక్ రిట్రీట్ బట్టి స్తుతించండి.

స్టాఫ్ కోఆర్డినేటర్ బ్రదర్ రాజకుమార్ పరిచర్య మరియు ఆరోగ్యం కొరకు, బ్రదర్స్‌కు ఇబియస్ స్టార్ట్ అగునట్లు, మైక్రో ప్రేయర్ సెల్స్ ఎఫెక్టివ్ గా ఉండునట్లు, నూతన కమిటీ, గర్ల్స్ మినిస్ట్రీ, జరగనున్న ఇ–క్యాంప్ కొరకు, బ్రదర్ హరిబాబు ఎల్.ఎల్.బి సెమిస్టర్ ఎగ్జామ్స్, బ్రదర్స్ ధనరాజ్, జాన్, కార్తీక్, హరిబాబు, రవీందర్, సిస్టర్ గోవర్ధిని కుటుంబాల రక్షణ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాల ఆత్మీయ ఎదుగుదల, మినిస్ట్రీ మరియు జాబ్ బాలెన్స్ చేయుటకు, సింగిల్ గ్రాడ్యుయేట్లకు దేవుని చిత్తంలో వివాహం, కాంపటిటివ్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

**బోయిన్‌పల్లి జోన్ :**

రెగ్యులర్‌గా జరుగుతున్నటువంటి గ్రాడ్యుయేట్ చిల్డ్రన్ బైబిల్‌స్టడీ, బోయినపల్లి బిబిఎస్, బ్రదర్ బోయజ్ జాబ్ విజయవాడకు ట్రాన్స్‌ఫర్ అయినందుకై, ఆగస్టు 1న జరిగిన గాస్పల్ ఈవినింగ్, గాస్పల్ ఈవెనింగ్ లో అంగీకరించిన వారికి జరిగిన ఫాలోఅప్, బ్రదర్ సిద్ధార్థను దేవుడు స్వస్థపరచినందుకు, రాహుల్, సిద్ధార్థ, జోసెఫ్‌లు ఇంటర్న్‌షిప్ కంప్లీట్ అయినందుకై, బ్రదర్ ఆది యొక్క తల్లికి దేవుడు ఇచ్చిన స్వస్థత మరియు బిటెక్ థర్డ్ ఇయర్ రిసల్ట్స్ బట్టి స్తుతించండి.

బ్రదర్ యాకోబు తండ్రిగారి ఆరోగ్యం కొరకు, నల్సార్ యూనివర్సిటీలో ఉన్నటువంటి సిస్టర్ ఐశ్వర్య స్టడీస్ కొరకు మరియు స్పిరిచ్యువల్ లైఫ్ కొరకు, జి జె నర్సింగ్ హోమ్‌లో జరుగుతున్నటువంటి బైబిల్ స్టడీ కొరకు, బైబిల్ స్టడీ తీసుకుంటున్న సిస్టర్ విజయ కొరకు, సహోదరుడు దివాకర్ రెడ్డి & విజయ కుటుంబం కొరకు వారి యొక్క ఆరోగ్యం కొరకు, బ్రదర్ దేవిడ్ సురేష్ ముంబైలో చేస్తున్నటువంటి ప్రాజెక్ట్ కొరకు, మైక్రో ప్రేయర్ సెల్స్ అర్థవంతంగా జరుగు లాగున, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా

ఎఫెక్టివ్‌గా ఉండు లాగున, బ్రదర్ రాహుల్ బ్రదర్ సిద్ధార్థ స్టడీస్ కొరకు స్పిరిచ్యువల్ లైఫ్ కొరకు బ్యాలెన్స్ చేసుకోవడానికి దేవుని సహాయం కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్ :**

మేడ్చల్‌లో రెగ్యులర్‌గా జరుగుతున్నటువంటి కంబైన్డ్ ఇబియస్, మేడ్చల్‌కి వచ్చిన బ్రదర్ ప్రశాంత్ కుటుంబాన్ని బట్టి, బ్రదర్ దేవిడ్ జాక్సన్‌కి దేవుడిచ్చిన స్వస్థతకై, బ్రదర్ సిద్ధార్థకి దేవుడిచ్చిన స్వస్థతను బట్టి, మేడ్చల్లో జరిగిన ప్రేయర్ వాక్స్ బట్టి స్తుతించండి.

మేడ్చల్‌లో ఉన్నటువంటి గ్రాడ్యుయేట్స్ కుటుంబాల కొరకు, మేడ్చల్‌లో మంచి పరిచర్య జరుగు లాగున, బ్రదర్ సిద్ధార్థ స్పిరిచ్యువల్ లైఫ్ కొరకు స్టడీస్ కొరకు, మేడ్చల్‌లో బైబిల్ స్టడీ గ్రాడ్యుయేట్ ఇంచార్జ్ బ్రదర్ సుబ్బారావు కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్ :**

రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ కి అటెండ్ అవుతున్న ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ కొరకు, క్రమంగా జరుగుచున్న బిబియస్, ఇబియస్ సెల్స్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ లైఫ్, మైక్రో ప్రేయర్ సెల్స్ ఎఫెక్టివ్‌గా ఉండునట్లు, ఇజియఫ్ అర్థవంతంగా ఉండునట్లు, బ్రదర్ ప్రభాకర్ తండ్రి సత్యానందం గారి ఆరోగ్యం కోలుకొనునట్లు, బ్రదర్ ప్రకాష్ కుమార్తె ఎగ్జామ్స్ మరియు కెరీర్ కొరకు, సిస్టర్ శశి భూషణి వివాహం కొరకు, సిస్టర్ సునీల ట్రాన్సఫర్ మహబూబాబాద్ నుండి హైదరాబాద్‌కు, అక్టోబర్ 19న జరగనున్న బ్రదర్ విష్ణు వివాహం, సిస్టర్ అర్చనకు హైదరాబాద్‌లో జాబ్ కొరకు, బ్రదర్ పవన్ యొక్క అంకుల్ రక్షణ కొరకు, బ్రదర్ నారయ్య స్పిరుచ్యువల్ లైఫ్ మరియు కుటుంబ రక్షణ, బ్రదర్ విజయ్ ప్రసాద్ గారి కుమార్తె బ్లెస్సీ ఎగ్జామ్స్ కొరకు, దీర్ఘ కాల వ్యాధితో బాధ పడుచున్న సిస్టర్ వినోలియా నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

గడచిన సంవత్సరం మినిస్ట్రీ అంతటిలో దేవుని కృపకై, ఇ.డబ్ల్యు.యస్ కాలనీలో మరియు యస్.హెచ్.ఎం హాస్టల్‌లో క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

నూతన ఇయు, ఇజియఫ్‌ల ఏర్పాటు, ఇయర్ ప్లాన్, అప్ కమింగ్ ఫాలో అప్స్, గర్ల్స్ మినిస్ట్రీ, ఇ డబ్ల్యుయస్ హాస్టల్ విద్యార్థుల రక్షణ, అవుట్ గోయింగ్ విద్యార్థుల కొరకు, మైక్రోప్రేయర్ సెల్స్, అర్థవంతమైన పర్సనల్ క్వాయిట్ టైం మరియు ప్రేయర్ లైఫ్ కొరకు, బ్రదర్ కిరణ్ తండ్రిగారి ఆరోగ్యం నిమిత్తం, బ్రదర్ అనిల్ తండ్రిగారి ఆరోగ్యం మరియు ఆర్థిక అవసరతల నిమిత్తం ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్ :**

ఇ-క్యాంప్ విషయంలో స్టూడెంట్స్ ఇనీషియేటివ్ మరియు వారి ఫ్రెండ్స్‌ను తీసుకుని వచ్చునట్లు చేస్తున్న ప్రార్థనలకై, జోన్‌లో నూతన కాంటాక్ట్స్ మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

అప్ కమింగ్ ఇ-క్యాంప్ కొరకు, రెగ్యులర్ ఎమ్‌పిసిల కొరకు, సిస్టర్ నిస్సీ సుఖ ప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు

నల్గొండ - యస్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**నల్గొండ :**

ఆగష్టు 10 నుండి 12 వరకు జరిగిన ఇసి క్యాంప్‌కు అటెండ్ అయి రక్షణ పొందిన 26 గర్ల్స్ మరియు 35 బాయ్స్, ఫైనాన్స్ సర్ ప్లస్, అర్థవంతమైన ఇజియఫ్ బైబిల్ స్టడీస్, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, 200 మందికి గాస్పల్ ప్రకటించడాన్ని బట్టి, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరికీ ఇచ్చిన ఆరోగ్యం కొరకు స్తుతించండి.

ఇ.క్యాంప్‌లో రక్షణ పొందిన విద్యార్థుల ఫాలో అప్, అందరు అర్థవంతంగా క్వయిట్ టైం కలిగివుండేలాగున, అర్థవంతముగా మరియు క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, అందరి ఇన్వాల్వ్‌మెంట్, మహాత్మా గాంధి యూనివర్సిటీ విద్యార్థుల ఫాలో అప్స్, కమింగ్ గాదరింగ్స్ కొరకు, బ్రదర్ సుధాకర్ ఇంక్రిమెంట్ నిమిత్తం ప్రార్థించండి.

సెప్టెంబరు 5

**ఉపాధ్యాయ దినోత్సవము**

మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంశలందుకున్న మన గ్రాడ్యుయేట్ సహోదర, సహోదరీలకు **'విద్యార్థి వెలుగు' శుభాకాంక్షలు** అందిస్తుంది.



# సాక్ష్యం

**– సహో. కె. కిరణ్ కుమార్, గ్రాడ్యుయేట్ హెల్పర్, వరంగల్.**

నా పేరు కె. కిరణ్ కుమార్. మాది క్రైస్తవ కుటుంబం. సండే స్కూలుకు వెళ్ళడం, యేసు క్రీస్తును గూర్చి వినడం నాకు సర్వసాధారణమైన విషయం. హైస్కూలు స్థాయి నుండి నాలో మార్పు మొదలయింది. సినిమాలు, స్నేహితులు... ఈ విషయాలేవి మా తల్లిదండ్రులకు తెలియదు. పదవ తరగతి పాసయ్యాను. స్కూల్ టాపర్ నేనే. పాలిటెక్నిక్ చదవాలని నాకు మొదటి నుండి కోరిక. కానీ నాకు సీట్ రాని కారణంగా ఇంటర్మీడియట్‌లో చేరాను. చాలా నిరాశకు గురయ్యాను. అదే సమయంలో నేను సువార్తను విని యేసు క్రీస్తు రక్షకుడని తెలుసుకొని ఆయనను హృదయంలో చేర్చుకున్నాను. నా పాపాలు ఒప్పుకొని మారు మనస్సు పొందాను. ఇంటర్ పూర్తి చేసుకుని బి.టెక్‌లో చేరాను. అదే సమయంలో డి.టి. క్యాంపుకు హాజరయ్యాను. కానీ రెండు సంవత్సరాల పాటు ఆత్మీయంగా పడిపోయిన స్థితిలో ఉండిపోయాను. సహో. విజయ మోహన్‌గారు నన్ను కౌన్సిల్ చేసారు. నన్ను నేను తిరిగి దేవుని పాదాల వద్ద సమర్పించుకున్నాను. ఈ సంఘటన 7, జులై 2013న జరిగింది. 2014లో N.M.T.C. కి వెళ్ళాను. అది ఇండోర్ (మావో)లో జరిగింది. ఆ కాన్ఫరెన్స్‌లో మిషనరీ పిలుపుకు లోబడ్డాను. తరువాత యం.టెక్‌లో జాయిన్ అయ్యాను.


రెండు సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసాను. ప్రతిసారీ పూర్తి కాల పరిచర్య విషయంలో వాయిదా వేస్తూ ఉండేవాడిని. 2016 ప్రభుత్వ శాఖలో ఉద్యోగం కోసం హైదరాబాద్‌లో కోచింగ్ చేరాను. ఎంతో మంది గ్రాడ్యుయేట్స్ నన్ను ప్రోత్సాహపరుస్తున్నా దేవుని పిలుపును పట్టించుకోకుండా వాయిదా వేస్తూ కాలం గడిపాను. మత్తయి 11:28, యెషయా 6:5, ఆది. కాం 12:1–5 పదే పదే తన వాక్యం ద్వారా దేవుడు మాట్లాడేవాడు. కానీ ఎందుకో నేను లోబడలేకపోయాను. రెండు దినాలు

ఉపవాసం ఉండి ప్రార్థించడం మొదలు పెట్టాను. యెషయా 66వ అధ్యాయం ద్వారా దేవుడు మాట్లాడినప్పుడు సంపూర్ణ సేవకు దేవుడు పిలుస్తున్నాడని నిర్ధారించుకొని ఆయనకు సమర్పించుకున్నాను. యుఇయస్ఐ టియస్ సెక్రటరీ సహో. జి. సుధీర్ కుమార్ గారిని కలిసినప్పుడు మంచి సలహాలిచ్చి నా కోసం ప్రార్థించి గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా యు.ఇ.యస్.ఐ.లో పరిచర్యను చేయవలసిందిగా నన్ను ప్రోత్సహించారు. ప్రస్తుతం నేను వరంగల్ నందు గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల మధ్య పనిచేస్తున్నాను. పనిలో నమ్మకముగా ఉండునట్లు నా కోసం ప్రార్థించండి.



– జీవితగాథ

# రెవ. పి.టి. చాందపిళ్ళ



**పయనీరింగ్ స్టాఫ్ మరియు యుఇఎస్ఐ తొలి జనరల్ సెక్రటరీ**

"దేవుడు మనకు ఒక భారాన్ని ఇచ్చినప్పుడు, దాన్ని నెరవేర్చుటకు అవసరమైన వనరులు, సంరక్షణ, జ్ఞానం, శక్తి సామర్థ్యాలు కూడా ఆయన మనకు ఖచ్చితంగా అనుగ్రహిస్తాడు" – రెవ. పి.టి.చాందపిళ్ళ

"ఆయన మదర్ థెరిస్సా వలె జీవిస్తాడు, కాల్విన్ వలె ఆలోచిస్తాడు" – అనర్గళంగా ప్రసంగించగల ఒక గొప్ప నాయకుడు. 1957 నుండి 1976 వరకు 17 ఏళ్ళు యుఇఎస్ఐ పరిచర్యలో జనరల్ సెక్రటరీగా పనిచేసి విద్యార్థులను మరియు మేధావి వర్గాలను క్రీస్తు సువార్తతో సంధించిన సేవా నాయకుడు రెవ.పి.టి.చాందపిళ్ళ.

పోడిమన్నల్ థామస్ చాందపిళ్ళ, మార్చి 18, 1926లో ఒక సామాన్య కుటుంబంలో జన్మించారు. ఆయన పేదరికాన్ని చాలా దగ్గరగా చూశారు. ఆయన తల్లిదండ్రుల త్యాగపూరితమైన ప్రోత్సాహ ఫలితంగా మంచి విద్యను పొందగలిగారు. తరువాతి కాలంలో ఆయన అమెరికా దేశానికి వెళ్లి వేదాంత విద్యను కూడా అభ్యసించగలిగారు. ఆయన వేదాంత విద్యను ముగించిన వెంటనే యుఇఎస్ఐ నందు స్టాఫ్‌గా చేరారు. అంతర్జాతీయ సువార్తీకునిగా, ప్రసంగీకునిగా మంచి గుర్తింపు పొందారు. అయినప్పటికీ ఆయన నిరాడంబర జీవితం, సామాన్యమైన జీవనశైలి అందరినీ ఆకర్షించేది.

**బాల్యం మరియు తల్లి యొక్క ప్రభావం :**

చాందపిళ్ళ తండ్రి చిరమన్నిల్ చాందపిళ్ళ థామస్, తల్లి సోసమ్మ థామస్. వారు సిరియన్ క్రిస్టియన్‌కు చెందిన మారతోమా సంఘ సభ్యులు. ఆయన తండ్రి దాదాపు 18 సంవత్సరాలు చర్చి మిషనరీ సొసైటీలో (సియంఎస్) మధ్య ట్రావిన్కోర్ ప్రాంతంలో కుజిక్కలా (Kuzhickala) అనే ప్రదేశంలో పనిచేశారు. ఆ తరువాత ఆయన గ్రామీణ ప్రాంత పరిచర్యను స్వంతగా ప్రారంభించారు. సియంఎస్ నుండి విడిపోయిన కారణంగా ఆర్థికంగా సహాయం అందక వారు కుటుంబంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమయంలో అతని తల్లి తన భర్తకు పరిచర్య విషయంలో ఎంతో తోడ్పాటును ఇచ్చారు. ఇద్దరు కుమార్తెల తర్వాత జన్మించిన చాంద పిళ్ళ వారికి ఏకైక కుమారుడు. వారు తమ జీవితంలో ఎంత అవసరం వచ్చినా అప్పు ఎన్నడూ చేయలేదు. కొంచెం పాలు, రైస్ కేక్‌ను కాఫీ షాప్‌లో కొనుగోలు చేయడం కూడా వారికి ఎంతో కష్టంగా ఉండేది. అటువంటి బీదరికంలో ఉన్నప్పటికీ వారు తమ కుమారునికి మంచి విద్య అందించాలని ఆశించారు. అతనిని ప్రసిద్ధిగాంచిన మారతోమా బోర్డింగ్ స్కూల్ మరియు గురుకులం హైస్కూల్ నందు చదివించారు. కొన్నిసార్లు స్కూల్ ఫీజు కట్టలేక అతడు టీచర్లకు కనబడకుండా వారి పాఠాలు విని ఆ స్కూలు ఆవరణలోనే నిద్రించేవాడు. ఎటువంటి ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని పాఠశాల విద్యను ముగించాడు.

అతని తల్లి ఎంతో దైవభక్తి గల స్త్రీ. ఆయన జీవితంలో ఆమె చెరగని ముద్ర వేసింది. ఆమె వారి బీదరికంలో కూడా క్రైస్తవ సద్గుణాలు కలిగి జీవిస్తూ ఎంతో మాదిరికరమైన జీవితాన్ని బిడ్డలకు చూపించింది. ఆమె వారికి అబ్రహాం లింకన్, జాన్ వెస్లీ, జార్జి ముల్లర్, హడ్సన్ టేలర్, బిషప్ అబ్రహాం మారతోమ వంటి ఎందరో దైవ భక్తుల జీవిత చరిత్రలను వినిపించేది. దేవుని యందు భయభక్తులు కలిగి ఉండటమే జ్ఞానమునకు మూలమని, అబద్ధమాడ కూడదనీ, అన్ని పరిస్థితులలో ప్రార్థించాలని, మౌన ధ్యాన సమయం తప్పనిసరిగా కలిగివుండాలని ఆమె తన బిడ్డలకు చిన్నతనం నుంచే బోధిస్తూ వారిని క్రమశిక్షణలో పెంచింది.

**దేవుని పరిచర్యకై పిలుపు :**

తన తల్లిదండ్రుల మాదిరికరమైన జీవితం పి.టి.చాందపిళ్ళను దేవుని సేవకై సిద్ధపడునట్లు చేసింది. ఒక అంటరాని బాలికను తమ గృహంలోనే ఆమె మరణ పర్యంతం వరకు ఉంచుకొని పరిచర్య చేయుట ఆయనను

ఎంతగానో కదిలించింది. ఒక వ్యక్తి యొక్క ఆత్మ ఎంత ముఖ్యమైనదో ఆ సంఘటన ద్వారా తెలుసుకున్నాడు. దేవుని పరిచర్యలో ధైర్యము, నిశ్చయత, నిబద్ధత మొదలగునవి అవసరమని నేర్చుకున్నాడు. దేవుని పట్ల తల్లికి ఉన్న భక్తి అతనిని క్రీస్తు పరిచర్యకై పిలుపును తెలుసుకునేట్లు పురికొల్పింది. అతడు సెలవులకు ఇంటికి వచ్చినప్పుడు ఆమె తనకు వచ్చిన దర్శనాలను అతనితో పంచుకునేది. కొన్ని సమయాలలో ఆమె మానసికంగా అనారోగ్యంతో ఉన్నప్పటికీ తన ఆలోచనలను అతనితో పంచుకునేది. ఆమె ఒకమారు ఓ కుమారుడా, నేను మరియు నీ తండ్రి ఎన్నడూ ఆకలిగా ఉన్న సమూహాలను సమీపించలేదు. వారు నీ కొరకు ఎదురుచూస్తున్నారు. వారికి క్రీస్తు యొక్క రక్షణ సువార్తను ప్రకటించు. ఆ సందేశంతో వారిని సమీపించు' అని పలికింది. ఇటువంటి దర్శనాల ఆధారంగా ఆయన క్రీస్తు పరిచర్యను తన విరామ సమయంలో జరిపించేవారు. యవ్వనుడైన చాందపిళ్ళ అనేక వేల మందికి బోధించాలనే భారాన్ని అర్థం చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు ఇద్దరు కలిసి మొదటి 25 సంవత్సరాలు ఎంతో శ్రద్ధగా పరిచర్య చేశారు. ఆ తరువాత అతని తల్లి దాదాపు 25 సంవత్సరాలు తాను మరణించే వరకు వ్యాధిగ్రస్తురాలిగా వున్నది.

**రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావము :**

1942 లో పి.టి. చాందపిళ్ళ తన హైస్కూలు విద్యను ముగించారు. ఆ దినాలలో భారతదేశంలో యుద్ధ ప్రభావము వలన ఎన్నో సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది. వాటిలో మొదటిది నిరుద్యోగ సమస్య. యుద్ధం కారణంగా ఆర్థిక కొరత ఏర్పడింది. దేశమంతా కరువు పరిస్థితులు. థామస్ కుటుంబం కూడా ఈ పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది. పి.టి. చాందపిళ్ళ తన పుస్తకం "My Mother! My Teacher! Tribute of a son to a godly mother" లో " ఓ దేవా నాకు ఒక దినానికి సరిపడా ఆహారం ఇవ్వు లేదా నన్ను మరణించనీ" అని చేసిన ప్రార్థనను గూర్చి ప్రస్తావించారు.

**ఉద్యోగము మరియు వివాహము :**

చాందపిళ్ళ కొంతకాలము ఒక పాఠశాలలో పేద విద్యార్థులకు వాలంటరీ టీచర్‌గా పనిచేశారు. తరువాత మిలటరీలో చేరాలని ఆశించారు కాని తన తల్లిదండ్రులు మిషన్‌లో పనిచేయాలనే ఆశను కలిగి ఉండటంతో ఆయన సౌదీ అరేబియాలోని అమెరికన్ ప్రెస్బిటేరియన్ మిషన్ హాస్పటల్ నందు మేల్ నర్సుగా పనిచేశారు. అతనిని సెయింట్ పాల్ లేదా బిషప్ అబ్రహాం మారతోమా వలె చూడాలని వారి ఆకాంక్ష. హాస్పటల్‌లో పనిచేస్తున్న సమయంలో ఆయన దేవునిని తెలుసుకొని క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించారు. 1955లో ఇండియాకు తిరిగి వచ్చిన తరువాత ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న డోరతి అనే క్రైస్తవ విశ్వాసురాలిని వివాహం చేసుకున్నారు.

**పరిచర్య జీవితం :**

నర్సింగ్ ట్రైనింగ్ ముగిసిన పిమ్మట చాందపిళ్ళకు వేదాంత విద్యను కొలంబియా యూనివర్సిటీలో చేయుటకు అవకాశం వచ్చింది. 1955లో M.Div పూర్తి చేసుకొని ఆయన యుఇఎస్ఐ లో స్టాఫ్ గా చేరారు. ఆ తరువాత యుఇఎస్ఐ జనరల్ సెక్రటరీగా 17సంవత్సరాలు పనిచేశారు. 1977 లో STECI (St.Thomas Evangelical Church of India) అభిషిక్త పాస్టరుగా చేరి తరువాతికాలంలో వైకార్ జనరల్ గా అదే చర్చిలో నియమించబడ్డారు.

1970 లో హిందూస్థాన్ బైబిల్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన మిషనరీ కాన్ఫరెన్స్‌లో ఆయన జాతీయ క్రైస్తవ స్థితిగతులను తెలుసుకున్నారు. ఆ తరువాత ఆయన జాతీయ స్థాయిలో ప్రముఖ క్రైస్తవ నాయకుడిగా గుర్తింపు పొందారు. అన్ని సౌవార్తిక సంఘాలను ఒకే గొడుగు క్రిందకు తేవాలనే జాతీయ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. FECI (Federation Of Evangelical Churches of India)కు 1976లో మొదటి జనరల్ సెక్రటరీగా నియమింపబడ్డారు. శామ్ కమలేశన్, ధియోడర్ విలియమ్స్, సత్కీర్తి రావు మొదలగు పేరుపొందిన సువార్తీకులపై ఆయన ప్రభావం మెండుగా వుంది. ఆయన SAIACS నందు వేదాంత విద్యార్థులకు 4 సంవత్సరాలు అధ్యాపకునిగా సేవలందించారు.

IVCF, USA వారి ఆహ్వానం మేరకు ఆయన 1969 Urbana Conferenceలో డా.బిల్లీ గ్రాహం గారితో కలిసి ముఖ్య ప్రసంగీకునిగా ఉన్నారు. అంతే కాకుండా IFES బోర్డు సభ్యునిగా కూడా ఉన్నారు. ఆయన ప్రఖ్యాత సువార్తీకులు డా.జాన్ స్టాట్ గారి సహవాసాన్ని ఎంతో కోరుకునేవారు. ఆయన వారితో వేదాంత సంబంధమైన అనేక విషయాలను ఉత్తరాల ద్వారా తరచుగా సంభాషించుకునేవారు.

**పి.టి. చాందపిళ్ళ రచనలు మరియు జీవనశైలి :**

ఆయన The Master Trainer, my

Mother! My Teacher! రచించారు. మరియు Missiological issues in New Testament Times అనే పుస్తకాన్ని SAIACS వారి కొరకు రాసారు. అంతే కాకుండా అనేక వ్యాసాలు వివిధ క్రైస్తవ పత్రికలకు రాసారు. ఆయన ఎక్కువగా సేవా పరిచర్య, మిషన్, నాయకత్వం మొదలగు అంశాలపై రాసేవారు. యుఇఎస్ఐలో స్టాఫ్‌గా పనిచేసి అతి చిన్న వయస్సులో పరలోక పిలుపును అందుకున్న జోసఫ్ అభిషేకరావు గారి జీవిత చరిత్ర 'ఏ గ్రెయిన్ ఆఫ్ వీట్' అనే పుస్తకాన్ని రాసారు. ఈ పుస్తకాన్ని 1972 లో GLS వారు ప్రచురించారు.

ఆయన తన జీవితంలో ఇద్దరు వ్యక్తులను అభిమానించారు. వారి జీవితం ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. వారిలో మొదటి వ్యక్తి బిషప్‌గా ఉన్న అబ్రహాం మారతోమా. ఆయన భారతదేశంలోని ప్రజలందరికి సువార్తను అందజేయాలనే భారం కలిగిన వ్యక్తి. కానీ ఆయన అతి త్వరగా 1947 లోనే మరణించారు. రెండవ వ్యక్తి మిషనరీ ఆసక్తి ఉన్న రెవ. కె. కె. మాథ్యు. ఈయన ధనవంతుడైనప్పటికి ఎంతో త్యాగశీలునిగా ఉండి చాందపిళ్ళకు మార్గదర్శకుడయ్యాడు.

ఆయన ఎంతో నిరాడంబరంగా జీవించేవారు. అమెరికా దేశంలో ఉన్నత విద్యను అభ్యసించి వచ్చినప్పటికీ తన దగ్గర ఉన్న ఖరీదైన దుస్తులను తీసివేసి కాషాయ రంగు కుర్తా, ధోతి మరియు సాధారణ చెప్పులను మాత్రమే ధరించేవారు. నేను ఈ ప్రపంచంలో ప్రయాణిస్తున్న ఒక యాత్రికుడను మాత్రమే అని ఆయన చెప్తూ ఉండేవారు. ఎంతటి చిన్న పనైనా చేయడానికి సిద్ధంగా ఉండేవారు. ఆయన ఎంతో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. అయినప్పటికీ వ్యక్తులపై గొప్ప శ్రద్ధను కనపరిచేవారు. సమాచారం అందించే విషయంలో, అది పోస్ట్ కార్డు రాసే విషయంలోనైనా సరే వేగంగా స్పందించేవారు. ఆయన దేవుని మీద ఆధారపడే విధానం అనేకమంది విద్యార్థులకు, తోటి స్టాఫ్ వర్కర్లకు మాదిరిగా ఉండేది. ఆయన తన సైకిల్ పై మద్రాసు నగరం లోని అనేక కళాశాలలను దర్శించేవారు.

యుఇఎస్ఐ ఆర్థిక విధానము ఆయన యుఇఎస్ఐ కు ఆకర్షితులయ్యేలా చేసింది. తాను స్టాఫ్ వర్కర్‌గా పనిచేసిన తొలి రోజుల్లో యుఇఎస్ఐ తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నది. తనకు, తన భార్యకు భోజనం కొనడానికి కుడా అనేక సందర్భాలలో వారి వద్ద డబ్బులుండేవి కావు. అలాంటి క్లిష్ట పరిస్థితులలో కుడా దేవునిని తప్ప ఆయన మరెవరినీ అభ్యర్థించలేదు.

**ముగింపు :**

పి.టి. చాందపిళ్ళ తన బైబిల్ విశ్వాసాలకు మరియు కనికరానికి మారుపేరుగా ఉండేవారు. SAIACS వంటి ప్రసిద్ధిగాంచిన వేదాంత కళాశాల వారు, ఆయన రాసిన పుస్తకాలను కోర్సు మెటీరియల్‌గా ఉపయోగిస్తున్నారు. ఆయన తన చివరికాలంలో జూబ్లీ మెమోరియల్ బైబిల్ కాలేజీ నందు WM హాస్పటల్‌లో అనారోగ్యంతో డిసెంబర్ 4, 2010 లో తన 84 వ ఏట పరిచర్య చేస్తూనే ప్రభువు సన్నిధికి వెళ్ళారు. ఆయన పేరు మీద యుఇఎస్ఐ వారు పి.టి చాందపిళ్ళ మెమోరియల్ స్కాలర్ షిప్ ను చదువుల్లోను, ఆత్మీయంగా అభివృద్ధి పొందునట్లు ప్రతీయేటా కొందరు విద్యార్థులకు అందజేస్తున్నారు. ఆ సేవా నాయకుని జీవితం ఈ తరం యుఇఎస్ఐ నాయకులందరికీ ఆదర్శం కావాలి.

(పై వ్యాసము ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)

– సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.


## వార్తలు

* సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని పురపాలకశాఖా మంత్రి కె. తారక రామారావు హైదరాబాద్ నగర వాసులకు పిలుపునిచ్చారు.

* ఆర్థిక మాంద్యం కారణంగా ముగింపు దశలోని ప్రాజెక్టులకు కేటాయింపులు భారీగా తగ్గాయి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడుకు భారీగా నిధుల కోత జరిగింది, పెండింగు బిల్లులకు కూడా కేటాయింపులు కొరత పడింది.

* యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా నల్లమలలో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, స్థానిక ప్రజలు ఆందోళన చేపట్టారు.

* టెన్నిస్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన డిగో మాటోస్‌పై అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య జీవితకాల నిషేధం విధించింది.




## సామూహిక బైబిల్ పఠనము (GBS)

### విశ్వాసుల బైబిల్ పఠనము
### (Believers Bible Study)

**వాక్య భాగము :దానియేలు 2:17-23**

దానియేలు అను పేరుకు అర్థము 'దేవుడు న్యాయాధిపతి' దానియేలు గ్రంథంలో దేవుని సార్వభౌమాధికారమును గూర్చి తెలుసుకుంటాము.

| | | |
|---|---|---|
| గ్రంథకర్త | : | దానియేలు |
| కాలము | : | క్రీ.పూ. 536 |
| మూల వాక్యము | : | 2:22 |

**నేపథ్యము** (Background) :

క్రీపూ. 605లో రాజైన నెబుకద్నెజరు యూదా ప్రజలను బబులోను దేశమునకు చెరగా తీసుకువెళ్ళాడు. వారిలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా ఉన్నారు. వీరు దేవుని దృష్టికి మనుష్యుల దృష్టికి పరిశుద్ధ జీవితమును జీవిస్తూ రాజు, రాజ్యాధికారులకు దేవుని సార్వభౌమాధికారాన్ని తెలియజేశారు.

**సందర్భము (Context) :**

రాజైన నెబుకద్నెజరు కనిన కల, కలభావమును చెప్పుటకు గారడీ విద్య కలవారు, కల్దీయులు విఫలమైనపుడు రాజు రాజ్యములోని జ్ఞానులందరిని చంపవలసిందిగా రాజ దేహ సంరక్షకుల అధిపతియైన అర్యోకుకు ఆజ్ఞాపించగా, దానియేలు అర్యోకు దగ్గర ఆ విషయం తెలుసుకుని, రాజైన నెబుకద్నెజరు దగ్గరకు వెళ్ళి కొంతసమయం యివ్వవలసిందిగా కోరి, కలను, కల యొక్క మర్మమును తెలసుకొనుటకు తాను తన స్నేహితులు, ఇతర జ్ఞానులు నశించకుండా ఉండుటకు దేవుని సన్నిధిలో ప్రార్థించే సందర్భము.

**వాక్యవిభజన (Division of the passage) :**

1. సామూహిక ప్రార్థన (Carporate Prayer) 17,18 వచనములు
2. ప్రార్థనకు జవాబు (Answer to Prayer) 19 వచనము
3. ఆరాధన, కృతజ్ఞత (Adoration and Thanks giving) 20-23 వచనములు

**చర్చించుటకు ప్రశ్నలు** (Questions for discussion)

**1. బబులోను లోని జ్ఞానులను చంపుటకు చేసిన రాజు యొక్క ఆజ్ఞకు గల కారణం ఏమిటి ?**

**జ.** బబులోను రాజు కల కని, మరచిన కల భావమును తెలుపుటలో జ్ఞానులు విఫలం కావడం వలన నెబుకద్నెజరు రాజు ఈ ఆజ్ఞ జారీ చేసాడు.

**2. దానియేలు ప్రార్థించుటకు తన స్నేహితులను ప్రోత్సహించుటలో అంతర్యం ఏమిటి ?**

జ. ఏక మనస్సుతో చేసే సామూహిక ప్రార్థన ఎంతో బలమైనది.

**3. దానియేలు లో ప్రార్థనపై గల ఆసక్తిని తెలుపండి ?**

**జ.** - జవాబు కోసం దేవుని దగ్గరకు వెళ్ళాడు.
- ఇతరులను (స్నేహితులను) ప్రార్థన కొరకై ప్రోత్సహించాడు.
- విశ్వాసంతో ప్రార్థించాడు. క్లిష్ట సమస్యకు దేవుడు మాత్రమే జవాబు ఇస్తాడని, ఇవ్వగలడని నమ్మాడు.
- నశించకుండా కాపాడేవాడు దేవుడే అని అనుభవపూర్వకముగా ఎరిగినవాడు.

**4. దానియేలు అనుభవం విద్యార్థి, గ్రాడ్యుయేట్ అనుదిన జీవితములో ఏ విధంగా ప్రోత్సహకరంగా ఉంటుంది ?**

**జ.** దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు. సమస్యలు, కొరతలు తీర్చువారు ఆయనే.

**5. దానియేలు దేవుని ఏ విధంగా ఆరాధిస్తున్నాడు ?**

**జ.** సర్వజ్ఞాని, సర్వశక్తిమంతుడు, నిత్యుడు, సార్వభౌమాధికారి, పరిశుద్ధుడు ఏకరీతిగా ఉన్నవాడు.

**6. 'దానియేలు స్తుతి' దానియేలుకు దేవునితో ఎలాంటి సంబంధాన్ని తెలియజేస్తుంది ?**

**జ.** దానియేలుకు వ్యక్తిగతమైన దేవుడు (Personal God)

**7. నీ (మన) ఆత్మీయ జీవితంలో దేవుని వ్యక్తిగతమైన దేవునిగా అనుభవించుటకు** (Experience) **కావలసిన అంశాలు ఏవి ?**

**జ.** - ప్రార్థనలో ఆయనతో సహవాసం, సంబంధం కలిగి ఉండుట.
- వాక్యానుసారమైన సాక్ష్య జీవితం
- అనుదినము ఆయనపై ఆధారపడే అనుభవం
- పరిశుద్ధత, యథార్థత, దేవుని భయము, విధేయత.



# దర్శనం

'దర్శనం' అనగానే మనకందరికీ బాగా తెలిసినది, మరియు మనకు వెంటనే గుర్తుకువచ్చేది పరిశుద్ధ గ్రంథములోని సామెతలు 29:18 (KJV), Where there is no vision, the people perish. The Hebrew word 'Pawrah' means 'to Perish' The Hebrew word 'Pawrah' was The word used in biblical proverb. Where a woman's hair was left flow out of its covering hair band i.e unconstrained in the wind in direction less and blown in all directions. స్త్రీలు వారి వెంట్రుకలు ఒక క్రమమైన రీతిలో పెట్టడానికి గాలికి ఇటు అటు వెళ్లకుండా ఉండడానికి 'హెయిర్ బ్యాండ్స్'ను వాడుతారు, ఈ హెయిర్ బ్యాండ్‌ను వాడకపోతే వెంట్రుకలన్నీ క్రమమైన రీతిలో ఉండకుండా చెల్లాచెదురుగా ఉంటాయి. ఎలా అయితే ఈ హెయిర్ బ్యాండ్ వెంట్రుకలను ఒక క్రమంగా ఉండడానికి ఉపయోగపడుతుంతో అలానే దర్శనం మనలను ఒకే పనిమీద లేక ఒక నిర్థిష్టమైన మార్గములో నడవడానికి ఉపయోగపడుతుంది. తెలుగులో 'కట్టులేక తిరుగుతారు' అంటే దర్శనం లేకపోతే ఒక నిర్థిష్టమైన గురి లేకుండా పరిచర్య చేస్తారు. ఆరంభం బాగా ఉండవచ్చును కానీ పోను పోను ఏమిచేయాలో తెలియక గందరగోళం, ఏమి చేసాము, ఏమిచేయాలో తెలియక ఒకే స్థితిలో ఉడిపోతారు లేకపోతే ఆగిపోతారు. మన UESI పరిచర్య అలాంటిది కాదు మనకు 'దర్శనం' వుంది కాబట్టే 1949 శుక్రవారం సాయంత్రం పూనమల్లె హై రోడ్, మద్రాసులోని ప్రొ. H. ఇనాక్ ఇంటిలో చిన్న విద్యార్థుల గుంపుతో ఉద్భవించిన ఈ విద్యార్థుల కొరకైన ఈ జ్వాల అనేక త్యాగపూరితమైన జీవితాల, ప్రేమ, ప్రార్థన, పని అనే ఇంధనం ద్వారా వెలుగుతూ, వెలిగిస్తూ ఇంటి నుండి ఇంటికి, ప్రాంతం నుండి ప్రాంతానికి, జిల్లా నుండి జిల్లాకు, రాష్ట్రము నుండి రాష్ట్రానికి ఆలా భారతదేశమంతా కళాశాల యువత హృదయాలను క్రీస్తు ప్రేమతో నింపుతూ వడివడిగా ముందుకు సాగుతూ అనేక శత్రువుల యొక్క ఆటంకాలను అడ్డంకులను దాటుకుంటూ కలువరి సువాసన ప్రజ్వలింపుతో ఈ యు.ఇ.యస్.ఐ. కాగడా మన హస్తాలకు అందించబడింది. ఈ దర్శనము ద్వారానే అనేకమంది విద్యార్థులు దేవుని రాజ్యంలో చేర్చబడ్డారు, కుటుంబాలుగా కట్టబడ్డారు, పరలోక సంబంధమైన ప్రణాళికలో పాలిభాగస్థులుగా చేయబడ్డారు, చేయబడ్డాము. కానీ మనం ఇక్కడ కాస్త ఆగి, ఈ దర్శనంతోనే మన పూర్వికులు చాలా ప్రభావితమైన పరిచర్య చేయగలిగారు, తరువాత తరానికి దర్శనం అందిచడంలో సఫలీకృతులయ్యారు అంటే 'అవును' అనే చెప్పాలి మరి మనము ఎందుకు అదే 'దర్శనం' అదే దేవుని కలిగి వారిలాగా మనం చేయలేకపోతున్నాము ? దర్శనం కలిగిన విద్యార్థులను, గ్రాడ్యుయేట్స్, కుటుంబాలను చూడలేకపోతున్నాము ? తెరిచిన గృహాలను ఎక్కువ చూడలేకపోతున్నాము. అన్నీ క్యాంప్స్‌కి హాజరైన విద్యార్థులు కూడా చదువులైన తరువాత సహవాసానికి చేరి నేర్చుకున్న విలువైన జీవిత పాఠాలను అనుసరిస్తూ, అంకిత భావంతో తరువాత తరానికి దర్శనాన్ని అందించాల్సిన బాధ్యత మన మీద వుంది అని గ్రహిచలేకపోతున్నారు. విద్యార్థుల జీవితాలలో పరివర్తన కనిపించడం లేదు నేర్చుకున్న సత్యాలతో తమ జీవితాలను కట్టుకోలేకపోతున్నారు, స్థిరపడలేకపోతున్నారు, ఫలభరితులుగా జీవించలేకపోతున్నారు. కొంతమంది విద్యార్థులు చదువులో రాణించలేకపోతున్నారు. దర్శనానికి జయజీవితానికి సంబంధం ఏంటి అంటారా ? దర్శనం ఒక పరిచర్యకు మాత్రమే ముడిపెట్టకూడదు, ఈ దర్శనం ద్వారా మనజీవితంలో ఆరోగ్యకరమైన మార్పులు రావాలి. మార్పుచెందాలి. ఈ దర్శనం మొదట వ్యక్తిలో మార్పును తీసుకొని వస్తుంది, ఆ వ్యక్తిని ఒక క్రమమైన జీవితాన్ని కలిగివుండేలా ప్రేరేపణ చేస్తుంది. ఇలా దర్శనం ద్వారా మార్పుచెందిన వారు కలసి పరిచర్యను చేసినపుడు, కచ్చితంగా దేవుడు వారి ద్వారా దేవుడు కోరుకొన్న

గొప్పకార్యాలు చేస్తాడు. అనేక మంది జీవితాల్లో క్రీస్తుని చూడవచ్చును. ఇలాగా వ్యక్తిత్వంలో మార్పును తీసుకొని వచ్చే ఈ దర్శనం కలిగివుంటూ, మనం తరువాత తరానికి అందించాలి. మరి ఈ బలమైన దర్శనాన్ని ఎలా తరువాత తరానికి అందించగలం ?

**1. దర్శనం బోధించబడేదికాదు చేపట్టబడేది** (Vision "Caught not Taught")

దర్శనం అనేది బోధించడం వలన రాదు, దర్శనం చేత పట్టుబడతారు. సంప్రదాయం చేత పట్టబడటం వలన అలవాటు చేస్తుందేగాని బోధించడం వలన రాదు ! (Culture is CAUGHT more than taught) పూర్వికులు బోధించడమే కాదు బోధకు తగ్గ విలువలతో జీవితాన్ని జీవించారు. విలువలతో కూడిన జీవిత విధానాన్ని నేర్పించారు. తోటివారికి మరి ముఖ్యముగా విద్యార్థులకు పరిచర్యలో కలసి పనిచేసే అవకాశం కల్పించారు, కలసి ప్రార్థించారు, కలిమిని, లేమిని పంచుకున్నారు. దేవునికి వారి ధనాన్ని ఇచ్చారు, ఇవ్వడం నేర్పించారు. వున్న వాటితో సంతుష్టి సహితమైన జీవితాన్ని జీవించడం చూపించారు. మన ప్రొ. ఇనాక్ గారి కుటుంబం వారి నెలసరి జీతాన్ని దేవునికి ఇచ్చి, అనుదిన అవసరాలకు దేవుని మీద ఆధారపడటం చూపించారు. సమయాన్ని, తలాంతులను, దేవునికి ఇష్టమైన విద్యార్థి జీవితాలలో వెచ్చించారు. ఇలాంటి ప్రభావితం చేసే సంప్రదాయాన్ని చూపించ కలిగినపుడు మాత్రమే మన యుఇయస్ఐ దర్శనం తరతరాలకు అందించబడుతుంది. దర్శనము ద్వారా పట్టబడితే వారిని ఎవరు ఆపలేరు. చదువులో ఉద్యోగంలో కుటుంబంలో ఎన్ని ఆటంకాలు వున్నా దర్శనము వారిని ప్రేరేపిస్తుంది ముందుకు సాగడానికి.

**2. వారి జీవితాలలో అనుభవపూర్వకమైన బోధనా పరిస్థితులను కల్పించండి.** (Create teachable movements in their life)

దేవుని పొలములోని పరిచర్య జ్ఞాపకాలు వారి హృదయాలలో స్థాపించాలి. నేర్చుకునే అవకాశం కలిగించాలి, అంతేగాని అవసరం లేని వంకలు చూపి, ఒక ఇయు విద్యార్థి తను పొందవలసిన FIELD TRAINING పొందే అవకాశం వున్న ఏరియా COMMITTEE MEMBER RESPONSIBILITY, ఈ బాధత్య అప్పగించడానికి కూడా మనం చాలా సాకులు చూపి వారికి శిక్షణ పొందే అవకాశాలను కాల రాస్తాము. ఒకవేళ అవకాశం ఇచ్చినా మన నిర్ణయాలే వారికి ప్రమాణాలు, విద్యార్థులు చేయవలసిన ప్రణాళికలు మనమే చేస్తాము, పనయినా వారి చేత చేయిస్తామా అంటే అది కూడా మనమే చేస్తాము. చివరకు ప్రోగ్రాం లీడింగ్, పాటలు పాడడం కూడా గ్రాడ్యుయేట్ చేస్తే విద్యార్థులకు దర్శనం ఎలా అందించగలం, వారు ఏమిచేయగలరు? అనుభవం లేకుండా చేసే పని ప్రభావంతంగా ఉండదు, చివరికి విద్యార్థులు ప్రేక్షకులుగా ఉండిపోతున్నారు. వారికి వున్నదే రెండు నుండి మూడు సంవత్సరాలు. ఈ కాల వ్యవధిలోనే వారు రక్షణ అనుభవం, శిష్యులుగా, నాయకులుగా అనుభవం పొంది వెళ్ళాలి. కానీ మనం వారికి విషయాన్నంతా బోధిస్తున్నాము గానీ ప్రయోగాత్మక శిక్షణ ఇవ్వడం లేదు. కొన్ని ప్రాంతాలలో విద్యార్థులకు అవకాశం లేకపోవచ్చునుగానీ, వున్న చోట మనం అవకాశం ఇవ్వము. మన పూర్వీకులు వారు చేస్తూ విద్యార్థులకు వారితో కలసి పనిచేసే అవకాశం కల్పించారు. అప్పుడు మాత్రమే విద్యార్థులు దర్శనంను పుణికి పుచ్చుకోగలరు. ఒకవేళ చదువులో అంతగా రాణించక పోవచ్చును గానీ అలాంటి వారికి చదువు విషయములలో ప్రోత్సాహ పరుస్తూ, దర్శనం చేత పట్టబడే విధంగా చేయవలసిన బాధ్యత మనమీద వుంది. మనం అవకాశం ఇవ్వకపోవడానికి గల కారణాలు చెప్పి సమర్థించుకోవడానికి చాలా చెప్పవచ్చు కానీ, ఒక విషయం మనం తెలుకోవాలి. దేవుడు మనకు అప్పగిస్తున్న విద్యార్థులు ఇంచుమించు తొంభై శాతం వరకు మధ్యతరగతి విద్యార్థులు, వారిని మనం TRAIN UP చేయాలి. వీరే దర్శనము చేత పట్టబడి వారి వ్యక్తిగత పరిస్థితులను చక్కబరుచుకొని, విద్యార్థి లోకానికి క్రీస్తు మార్గం చూపే నాయకులుగా ఎదగాలి. ఓటమి నుండి బయటకు రావడానికి, తప్పిదాల నుండి అనుభవం నేర్చుకోవడానికి తడబాట్లు నుండి సరిచేసుకొనే అవకాశాలు మనం కల్పించాలి. ఈ అనుభవాలే ఆశ్చర్యమైన గొప్పకార్యాలు చేయడానికి కావలసిన ధైర్యం, బలం, దేవుని మీద విశ్వాసాన్ని పెంచుకోవడానికి దోహదం చేస్తాయి. "ON WHAT BASIS SOMEONE EXPECT GREAT THINGS FROM GOD AND ATTEMPTS GREAT THINGS FOR GOD" కాబట్టి మనం అనుభవం ద్వారా నేర్చుకోవడానికి అవకాశం కల్పిద్దాము.

**3. వృత్తాంతాలను తెలియజేయి** (TELL THE STORIES) :

"Stories has real power" మనం ఖచ్చితంగా మన యుఇయస్ఐ ఉద్యమం యొక్క చరిత్ర ఎలా ప్రారంభించబడింది, ఎవరెవరు పనిచేసారు, వారి జీవిత విశేషాలు, వారు ఎదుర్కొన్న సవాళ్లు, దేవుని మీద

ఆధారపడిన విధానం, దేవుని బలమైన శక్తి ఎలా వారికి తోడుగా వున్నది. వారు ఏవిధముగా పరిచర్యను కొనసాగించారు మొదలగు విషయాలను సందర్భానుసారంగా విద్యార్థుల ముందుంచాలి.



**4. మనం చేయగలం** (We can do it)

ఈ విధముగా మనం దేవుని సహాయంతో దర్శనం కలిగి పనిచేస్తూ,మాదిరికరమైన జీవితాన్ని జీవిస్తూ, ఈ విద్యార్థి జ్వాలను మన తరువాతతరానికి అందజేద్దాం.

**ముగింపు (CONCLUSION)**

భారతదేశపు కోటీశ్వరుడైన 'రిలయన్స్' అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ, ధనవంతురాలే కాదు ఈమె 'FOOTBALL SPORTS DEVELOPMENT LIMITED (FSDL)'కి ఛైర్ పర్సన్ కూడా ఈమెకు ఒక దర్శనం వుంది, ఆ దర్శనం... దేశంలో లక్షల సంఖ్యలో చిన్నారులు తమకు నచ్చిన క్రీడలకు పరిచయం చేయడమే తన 'దర్శనం' అని స్పష్టం చేసింది. ఈ దర్శనసాకారం కోసం ఆమె చాల ప్రణాళికలు, ఈవెంట్స్, ప్రోగ్రామ్స్, ఆక్టివిటీస్, అంబాసిడర్స్ను సెలెక్ట్ చేసింది. క్రికెట్ ఐపీల్ లాగానే, ఫుట్‌బాల్ ఇండియన్ సూపర్ లీగ్ కండక్ట్ చేస్తున్నారు. దీనిలో భాగంగా అండర్ -17, అండర్-12 football leags జరిపి 2020లో అండర్ 17 మహిళా ఫిఫా వరల్డ్ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతుంది. అప్పటిలోగా ప్లేయర్స్ నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా FSDL పనిచేస్తుంది. ఒక దేశానికి మాత్రమే ధనవంతురాలు తనకు ఉన్న డబ్బును బేస్ చేసుకొని, భారతదేశంలోని అనేక యువ ఆటగాళ్ళను ప్రోత్సహించాలని ఆమెకున్న దర్శనం కొరకు కష్టపడుతున్నారు. దీని వల్ల చాలామంది ప్లేయర్స్‌కి అవకాశం వస్తుంది. మంచిదే. మరి యుఇయస్ఐకి అధినేత క్రీస్తు ప్రభువు. సర్వసంపదలు ఆయనవే. ఈ అధినేతకున్న పరలోకసంబంధమైన ఈ దర్శనం "Transformed Students Impacting The Campuses And The Nation As Disciples of The Lord Jesus Christ" అనేక మంది జీవితాలలో నిజమైన వెలుగును నింపింది, ఇంకా మిగిలిన విద్యార్థి హృదయాలలో నిండుకొని ఉన్న కటిక చీకటిని పారద్రోలగలిగే ఏకైక వెలుగు మార్గం, నీతి సూర్యుడు అయిన క్రీస్తు ప్రేమను పంచడానికి గొప్పదర్శనం ఇవ్వడం జరిగింది. ఈ గొప్ప దర్శనాన్ని కలిగి పనిచేస్తూ ముందున్న తరానికి అందిద్దాం.

ం- సహో. **సత్యవేలు,** డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, హైదరాబాద్.






# "UNITY, LOVE & PRAYER" - JOHN 17:20 23.

## UESI- TS SECOND TRIENNIAL CONFERENCE

**Dates : 11th -14th January, 2020**
Venue: Word and Deed,
Hayathnagar, Hyderabad

**Speakers** : Key note address : Mr. A. S. Isaac
**Expositions** : Mr. Tejdor Teiwsoh
**Translator** : Mr. S. Simon, Hyderabad
**Devotions** : Mr. David Raj Kumar

**Plenary Sessions:**

Leaving a legacy : Mr. P. John Victor
Friendship Evangelism (for students) : Mr. Kodandaram
Missions in 21st Century : Mr. Shibu K. Mathews

**Conference Committee:**

Chairman : Mr. Ch. Moshe Babu
Co-ordinators : Mr. K. Adam & Mr. Rapaka Prakash
Director : Mr. Srinivas, NTPC
Treasurer : Mr. Joshi, BHEL
Registrar : Mr. Suman, Ranga Reddy Dist.
Asst. Registrar : Mr. K. Hari Babu, Warangal
Prayer I/c : Dr. Prathima
Choir I/C : Mr. John Christopher
Souvenir I/c : Mr. Gabriel, Staff
EX- Officio's: President : Mr. N. Sunil Kumar
Secretary : Mr. A. J. Anand Raj
State Secretary : Mr. G. Sudhir Kumar
Treasurer : Mr. D. Anil Kumar
SSC Chairman : Mr. Daniel


Expected Delegates : 2200

Registration and Food charges:
For students and unemployed graduates : Rs 500/-
For single graduates : Rs 1500/-
For families : Rs 2500/-
For above 12 years children : Rs 300/-
**Financial need : Rs 30 Lacs**

**Contact : Mr. K. Adam Kumar, Kodad,**
Cell – 9490536446, Email: adamkumar1965@gmail.com
Mr. R. Prakash, Hyderabad, Cell – 8008402016, Email: prakashrapaka@gmail.com

PUZZLE

## సెప్టెంబరు '19 పజిల్ - నహూము (1-3 అధ్యాయములు)



**అడ్డం:**

1. కనానుకు ఉత్తర సరిహద్దు ప్రదేశం ఏది ?
5. ఇశ్రాయేలీయుల మీద భారము దేనితో పోల్చబడినది ?
6. నీనెవె పట్టణమును నహూము ఏ విధంగా సంబోధించాడు ?
9. ఆపత్కాలములో దేవుడు మనకు ఎలాంటి వాడు ?
10. అష్షూరీయుల రాజ్యాన్ని జయించిన వారు ఎవరు ?

**నిలువు:**

2. అష్షూరీయులు జయించిన ఐగుప్తు దేశపు పట్టణం ఏది ?
3. నహూము జన్మస్థలమైన పట్టణం నూతన నిబంధనలో ఏ విధంగా వ్రాయబడింది ?
4. 'షిహోరు నది'కి మరొక పేరేమిటి ?
7. ఆయన దినమున అగ్నివలె మెరుస్తున్నవి ఏమిటి ?
8. మొదటి అధ్యాయంలోని సంఘటన ఏ అష్షూరీయుల రాజు కాలంలో జరిగినది ?

**– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్**

## ఆగష్టు '19 పజిల్ జవాబులు

| నిలువు | | అడ్డం | |
|---|---|---|---|
| 1. | తేమాను (ఆది 36:11) | 3. | జ్ఞానులు (1:8) |
| 2. | నాశనము విడుదల | 4. | దర్శనము (1:1) |
| 5. | హృదయ గర్వము | 6. | న్యాయవంతుడు |
| 8. | చోరులు (1:5) | 7. | దక్షిణ దిక్కు (1:19) |
| 10. | ఏశావు (ఆది 36:9) | 9. | ద్రాక్షా పండ్లు ఏరువారు (1:5) |

**విజేతలు:** Bro. John Bhushanam (Vidya Nagar Zone)



# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"...మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి, దీని చేసి మీరు నన్ను శోధించినయెడల..."**

(మలాకీ 3 :10)

ప్రియమైన యుఇయస్ఐ-టియస్ సభ్యులందరికి ప్రభుక్రీస్తు నామములో శుభములు.

మన పరిచర్య అవసరాల గురించి ఎడతెగక ప్రార్థన చేస్తూ పెరిగిన బడ్జెట్ Rs. 7,70,000కు మరియు ఉన్న కొరత Rs. 2,30,000కు అనుగుణముగా స్పందిస్తున్న ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదములు.

దేవునికి మనము పరీక్షపెట్టవచ్చా? ఇది సాధ్యమా?? అవును! మనము చాల విషయాలలో దేవునిచేత పరీక్షింపబడతాము, కానీ ఎప్పుడైనా దేవునికి మనము పరీక్ష పెట్టవచ్చా అని ఆలోచిస్తే, వాక్యంలో ఒకచోట మాత్రము చాలా స్పష్టముగా మనము కూడా దేవుని శోధించవచ్చు అని వ్రాయబడివున్నది (మలాకీ 3 :10 ). "మొదట ఆయన మందిర నిధిని నింపి తరువాత ఆయనను శోధించడము", ఈ విషయములో ఎప్పుడైనా నేను దేవుని పరీక్షించానా అని ఆలోచించడము మొదలు పెట్టాను, కానీ అలాంటి సందర్భాలు కనుచూపు మేరలో నాకు కనిపించలేదు. మనము దేవునికి ఇస్తున్నాము, కాని ఆయనను శోధించేంతగా అది ఉన్నదా? లేదా? అని చూసుకోవాలి. అయితే మన పూర్వికుల జీవితాలలో ఈ పరీక్ష ప్రతినెలా దేవుని ముందుంచినట్లు చూస్తాము. ప్రొ. ఇనాక్ గారి జీవితంలో నెల మూడవ రోజు నుండే శోధించడము మొదలు పెట్టేవారని 'ఆయన అడుగుల్లో' చదువుతాము. మనము నిజముగా దేవుని శోధించేంతగా ఇస్తున్నామా! మన దాతృత్వం మనలను బాధించేంతగా ఉందా! అంటే మన సౌకర్యాలకు, అత్యవసరాలకు ఇబ్బంది కలిగించేంతగా ఉందా !.... ఆలోచిద్దామా!

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగినందులకు,
2. Rs. 50,000/- కొరత తీర్చబడిన దానిని బట్టి,

**ప్రార్థించండి :**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని ఇయు, ఇజిఎఫ్‌లు స్పందించులాగున
2. ఇప్పటివరకు మిగిలివున్న కొరత Rs. 1,80,000 కొరకు
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ స్థాయి నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అవసరమైన Rs. 62,00,000 గురించి

ప్రశ్న : రాష్ట్ర నూతన బడ్జెట్‌కు అనుగుణముగా ఇయు, ఇజియఫ్ ఎంత కాంట్రిబ్యూషన్ పెంచవలసివుంది?
జవాబు: మన బడ్జెట్ Rs. 7,70,000 కానీ మనకు ప్రస్తుతము అందుతున్న కాంట్రిబ్యూషన్స్ సుమారు Rs. 6,00,000 మాత్రమే, కనుక 25% వరకు వ్యత్యాసం ఉంది, మీ స్థానిక కమిటీలలో ప్రార్థన చేసి తగినంత పెంచవలసినదిగా మనవి.

ఇట్లు,
క్రీస్తులో మీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| August'19 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 5,96,153 | Field Staff Salaries | 4,71,177 |
| Staff Support | 73,600 | Office Staff Salaries | 47,782 |
| UESI | 175300 | Committee Meetings | 8,554 |
| | | EC & SSC Students Travel | 1,560 |
| Deficit | 178286 | Health Insurance | 15,917 |
| | | Office Rent | 12,800 |
| | | Repairs & Maintenance | 15,108 |
| | | UESI | 2,00,300 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 2,31,141 |
| Total | 10,23,339 | Total | 10,23,339 |



– సహో. క్రాంతి, నాచారం జోన్

# యాడబోయినవు అన్న....

## విద్యార్థి హృదయ లోతుల్లోని వేదన....

**నువ్వు యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు.**

ఎవదున్నాడు నాకోసం అనిపిస్తుంది ఓడిన ప్రతిసారి...ఉత్ప్రేరకంలాంటి నీమాటల కోసం వెదుకుతున్న... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. నా జీవిత భవనం పగుళ్ళల్లోంచి మృత్యు సంగీతం ప్రవేశించి హేళన చేస్తుంది... ఆ మృత్యుంజయుని ప్రేమ కథ చెప్పడానికి...నన్ను పురికొల్పడానికి... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. రోడ్డులో ఇరుక్కుపోయి నలుగుతున్న కంకరరాళ్ళ లాగా నలిగిపోతున్న నా జీవిత ప్రయాణంలో నన్ను సరిచేయడానికి... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. ఏదో దిగులు... గడ్డులుగులా ఎదలో దిగబడింది... దాన్ని తీసి పారేయటానికి.. ఆయన వాక్యం తీసుకుని నాదగ్గరకు... రా..అన్న...!

యాడబోయినవు అన్న... కనబడని షరతులకు లోబడుతున్నా... అదృశ్య సంకెళ్ళకు బందీగా ఉంటున్నా... నిత్యం రొదపెట్టే కీచుగొంతులకు బానిసనవుతున్నా... భావజాలాల ఒత్తిడిలో మునిగి పోతున్నా... వీటన్నిటినుండి తట్టుకొని నిలబడటం నావల్ల కావటం లేదు... నన్ను ఆదరించడానికి... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. జీవితం యొక్క కొవ్వొత్తి మసక బారుతుంది. చీకటి బెదిరిస్తుంది. ఉసురు ముఖంతో ఎదురు చూస్తున్న... నన్ను ఆయన సంతోషంతో, ఆయన వెలుగు నింపే మాటలతో నింపుతావని... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. వాట్సప్ డి.పి మరియు స్టేటస్ అప్‌డేట్ చేసినంత త్వరగా ఆయన వాక్యాన్ని... నాహృదయంలో అప్‌డేట్ చేసుకోలేకపోతున్నాను... నాకు సరైన సలహా ఇవ్వడానికి... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. సత్యం తెలిసికూడా నామనస్సుని మాయపొర కమ్మేస్తుంది. నువ్వు క్రీస్తు రాయబారివేగా రామరి నాలోని ఆ భారం తీసేయడానికి... రా..అన్న...!

యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. గూడు కట్టిన నాజీవిత వ్యధలను నీగూడు మీద తలవాల్చి... గుండె పగిలేలా ఏడ్వాలని ఉంది. రా..అన్న...! నీ భుజంపై నాకు కొంచెం చోటు ఇయ్యి...యాడబోయినవు అన్న... నీ జాడ లేనే లేదు. కాళ్ళు, కళ్ళు, గుండె, లివర్ వెంటనే జాగ్రత్త పడతారు... తలకాయ సరిగ్గా పనిచేయకపోతే ఎవరు పట్టించుకోరెందుకు అన్న... రా..అన్న...!

నాలాంటి వాళ్ళకోసం కార్చున్నా కొన్ని గరం బిందువులను, ఆయన పాదాల దగ్గరో... అనురాగం, అనుబంధాల రక్త మాంసాలు లేని, అస్థిపంజరాలు లాంటి అపార్ట్‌మెంట్స్ నుండి దిగిరా... అన్న...! నన్ను పలకరించడానికి... మహా అయితే నీనుంచి నే ఆశించేది. కూసింత ప్రేమ... గుప్పెడు మెతుకులు...

విద్యార్థి గీతావళిలోని తెలుగు పాట సంఖ్య 53(41)లోని 4వ చరణం చూడు అన్న... ఎండిపోయిన భూమి... వానచుక్క కోసం ఎదురు చూస్తున్నట్లు వసతి గృహంలోని చువ్వ విరిగిన కిటకిలోనుండి ఎదురుచూస్తున్న... నీ రాకకోసం... రా... అన్న...!

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.